ఏపీపీఎస్సీ పరీక్షలు పక్కాగా నిర్వహించాలి

ఏర్పట్ల పై సమీక్షించిన డీఆర్వో అనిత

విశాలాంధ్ర-విజయనగరం: ఏపీపీఎస్సీ ద్వారా 5 నోటిఫికెషన్ల ద్వారా 11 కేటగిరీలలో పలు పోస్టు లకు నిర్వహిస్తున్న పరీక్షలు పక్కాగా నిర్వహించాలని డి.ఆర్.ఓ అనిత ఆదేశించారు. ఆది వారం తన ఛాంబర్లో ఏర్పట్ల పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ నెల 25 నుండి అక్టోబర్ 6 వరకు (28 నుండి 2 వరకు తేదీలలో తప్ప) ఈ పరీక్షలు ఉదయం 9.30 నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుండి 5 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. గాజులరేగ లోని సత్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీ లో జరుగుతాయని, కాలేజీ వద్ద పరీక్షా సమయాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైతే 144 సెక్షన్ అమలు చేయాలని సూచించారు. అభ్యర్థులకు తాగు నీటి సదుపాయాన్ని కలిగించాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, తగు బందోబస్తును ఏర్పాటు చేయాలని, అత్యవసర మందులతో మెడికల్ పాయింట్ ను ఏర్పాటు చేయాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పోలీస్, వైద్య సరోగ్య, విద్యుత్ శాఖల అధికారులు, ఏపీపీఎస్సీ ప్రతినిధులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ దేవ్ ప్రసాద్. సత్య కాలేజీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కళ్ళకు గంతలు కట్టుకొని మోకాళ్లపై నిరసన

విశాలాంధ్ర-గజపతినగరం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా ఆదివారం గజపతినగరంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన శిబిరంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కళ్ళకు గంతలు కట్టుకొని మోకాళ్లపై నిలిచి నిరసన తెలియజేశారు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కె ఏ నాయుడు సూచనల మేరకు పలు నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గజపతినగరం మండల పార్టీ అధ్యక్షులు అట్టాడ లక్ష్మీ నాయుడు గంట్యాడ మండల పార్టీ అధ్యక్షులు కొండపల్లి భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అక్రమ అరెస్టులు ఖండించండి

టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీనాయన

విశాలాంధ్ర-బొబ్బిలి: టిడిపి మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ కేసుల్లో ఇరికించి జైలుకు పంపించిన సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ఓటు ద్వారా ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీ నాయన పిలుపునిచ్చారు. అక్రమ అరెస్టులు ఖండించాలని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ తీరు పైన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు ని ఆక్రమంగా అరెస్ట్ చేసి రిమాండ్ విధించడం పై రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి నాయకులు కార్యకర్తలు నిరసన తెలుపుతూ చేస్తున్నటువంటి రిలే నిరాహార దీక్షలో భాగంగా స్థానిక టిడిపి నియోజకవర్గం ఇంచార్జ్ బేబినాయన నాయకత్వంలో తలపెట్టిన రిలే నిరాహార దీక్ష ఆదివారం కు 12 రోజులకు చేరింది. రిలే నిరాహార దీక్షలో బొబ్బిలి మండలం పారాది గ్రామం మాజీ సర్పంచ్ మరియు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అల్లాడ.భాస్కరరావు ఆధ్వర్యంలో మండలంలో గల పారాది గ్రామం నుండి సుమారుగా 200 మంది మహిళా మణులతో కలసి దీక్షను చేపట్టారు.ఈ దీక్షా కార్యక్రమంలో బాబు కి తోడుగా మేమున్నాం అనే కరపత్రాలను పంచుతూ చంద్రబాబు నాయుడు కి మద్దతు తెలుపుతూ,సంతకాల సేకరణ చేస్తూ దీక్ష కొనసాగించారు. రిలే నిరాహార దీక్షలో ఉన్న మహిళలకుమద్దతుగా నియోజకవర్గ ఇన్చార్జ్ బేబినాయన తో పాటుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అల్లాడ.భాస్కరరావు ,బొబ్బిలి పట్టణ అధ్యక్షుడు రాంబార్కి.శరత్ బాబు ,బొబ్బిలి మండల పార్టీ అధ్యక్షుడు వాసిరెడ్డి.సత్యనారాయణ నియోజకవర్గంలో గల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకటరమణ రాజు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలం సోమలింగాపురం పంచాయతీ వైసిపి సీనియర్ నాయకులు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సిరువూరు వెంకటరమణ రాజు (పెదబాబు) జన్మదిన వేడుకలు ఆదివారం ఆయన స్వగ్రామంలో అభిమానులు నడుమ ఘనంగా జరిగాయి. మండల నలుమూలలు నుండి వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు విచ్చేసి వెంకటరమణ రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం నుండి ఒంటిగంట వరకు ఆయన స్వగృహం వద్ద కోలాహాలంగా నిర్వహించడం జరిగింది. అనంతరం వైసిపి నేతలు అభిమానులు నడుమ కేక్ కట్ చేశారు. కేకును అభిమానులు ఆయనకు తినిపిస్తూ. కేక్ ను పంచుకొని జన్మదిన వేడుకలు ఆనందంగా జరుపుకున్నారు.

సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంపకృష్ణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : రాష్ట్రంలో అభివృద్ధి ఏంటో చేసి చూపించిన నారా చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేసి కక్ష సాధిస్తున్న సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ పిలుపునిచ్చారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకి నిరసనగా ఎస్.కోటలోని ఆకుల డిపో వద్ద 12వ రోజు నిరాహారదీక్షలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణతో కలిసి వేపాడ మండలం అధ్యక్షుడు గొంప వెంకటరావు ఆధ్వర్యంలో గుమ్మడి భారతి, గొరపల్లి రాము, గుమ్మడి రాంబాబు, బల్లంకి నాగమయ్య, కుప్ప గంగయ్య, కొట్టన అర్జున రావు, ముదపాక రాము, చప్ప గడ్డి జగన్, రావాడ సత్తిబాబు, గేడి సన్నిబాబు, గుడివాడ ఈశ్వరరావు ఆదివారం రిలే నిరాహారదీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గొంప క్రిష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు హయంలో ఉమ్మడి రాష్ట్రంలో అభివృద్ధి అంటే ఏంటో నిరూపించిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అని స్పష్టం చేశారు. కల్మషం లేని వ్యక్తి..ఏ తప్పు చేయని వ్యక్తి అయినా అనవసరంగా కావాలని తప్పుడు కేసు బనాయించి చంద్రబాబుని జైల్లో పెట్టడం దారుణమైన పరిస్థితి అన్నారు. అదేవిధంగా జగన్ 16 నెలలు జైల్లో ఉన్నాడని చంద్రబాబు నాయుడుని కనీసం 16 రోజులైనా జైల్లో ఉంచాలనే ఉద్దేశంతో ఒక సైకో మాదిరిగా జగన్మోహన్ రెడ్డి వ్యవరిస్తున్నారని ఇది మంచిది కాదన్నారు. వచ్చే ఎన్నికల్లో మేము గెలుస్తాం టీడీపీకే అధికారం వస్తుందని జోస్యం చెప్పారు. ఈ రిలే నిరాహారదీక్షలో గొంప వెంకటరావు, గొరపల్లి రాము.గుమ్మడి వాణి భారతి గారు(నియోజవర్గ మహిళా అధ్యక్షురాలు) ,సేనాపతి లీలా అప్పారావు (వీలుపర్తి సర్పంచ్),గొర్రుపోటు రమణ (ఎక్స్ ఎంపీటీసీ సోంపురం), సిరికి రమణ, జనపరెడ్డి ఈశ్వరరావు, సేనాపతి గణేష్, కర్రి రామారావు, గొంప రామకృష్ణ, కందిపల్లి రామేష్, బల్లంకి దేముడు, సలాది రాము, కొట్యాడ వెంకట రావు, బొత్స జయరాజు, కందిపల్లి అప్పల నాయుడు, గొంప సత్యనారాయణ, భోజంకి నారాయణ మూర్తి, వేపాడ మండలం తెలుగుదేశం పార్టీ సర్పంచులు, ఎంపీటీసీ, ఐటీడీపి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పాల్గొన్నారు.

అంగన్వాడీ ల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ

విశాలాంధ్ర-విజయనగరం: అరెస్టలతో ప్రజాభిప్రాయాలను వినిపించకుండా చేయలేరని, ఉద్యమాలను అణగదొక్కలేరని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ అన్నారు. విజయవాడ తరలివెళుతున్న అంగన్వాడీ కార్యకర్తలను అరెస్ట్ చేయడం అన్యాయమని అక్రమ అరెస్టలను ఖండిస్తున్నామన్నారు. అంగన్వాడీ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన ప్రధాన కార్యదర్శి మద్ది మాణిక్యంను ఎస్స్ కోటలో ఆదివారం అరెస్ట్ చేయడంతో పాటు రాజాం లో నీలకంఠేశ్వర యాదవ్, శ్రీదేవిలను అరెస్ట్ చేశారన్నారు. వీరితో పాటు జిల్లా వ్యాప్తంగా అనెకమంది అంగన్వాడీ కార్యకర్తల అరెస్టలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఒమ్మి రమణ తెలిపారు.

అంగన్వాడీ కార్యకర్తలు ముందస్తు అరెస్టులు

విశాలాంధ్ర -వేపాడ: అంగన్వాడీ కార్యకర్తల న్యాయ పరమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఈ నెల 25న విజ యవాడలో జరగ నున్న ధర్నా కార్యక్రమానికి హాజరుకాకుండా ముందస్తుగా అరెస్టు చేయడం శోచనీయమని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కొట్యాడ వెంకటలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ కార్యకర్తలను రెగ్యులర్ చేయాలని, జీతంలో సగం పెన్షన్ ఇవ్వాలని, జీతాలు , రిటైర్మెంట్ బెనిఫిట్లను పెంచాలని , తదితర తమ న్యాయమైన సమస్యలు చెప్పుకునే హక్కుఆంధ్రప్రదేశ్ లో లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర యూనియన్ల పిలుపుమేరకు ఈరోజు విజయవాడ బయలుదేరవలసి ఉన్నప్పటికీ, వల్లంపూడి పోలీసులు ఉదయమే ఇంటికి వచ్చి, తనతోపాటు మరి కొంతమంది అంగన్వాడీ కార్యకర్తలను అదుపులోకి తీసుకోవడం విచారకరమన్నారు.

పదవికే పేరు 'చిన్న శ్రీను' పాలనా తీరు

విశాలాంధ్ర-విజయనగరం : పదవినలంకరించి పేరు పొందినవారు కొందరైతే ఆ .పదవికే వన్నెతెచ్చిన పాలకులు మరికొందరు. ఆ రెండవ కోవకు చెందిన నేతే జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు. చిన్న శ్రీనుగా అభిమానులు,కార్యకర్తలు పిలుచుకునే జననేత ఆయన. జిల్లా పరిషత్ చైర్మన్‌గా బాధ్యత లు చేపట్టిన రెండేళ్ల కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చెపట్టడంతో పాటు కష్టాల్లో వున్నవారిని మానవతా దృక్పథంతో ఆదుకున్నారు.

అభివృద్ధే ధ్యేయంగా....

విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ గా మజ్జి శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించిన నేటికీ రెండేళ్లు కావస్తోంది. .జిల్లా సర్వతోముఖాభివృద్ధి దిశగా ఆయన చేస్తున్న క్రుషి అధికార అనధికార ప్రముఖులతో పాటు, ప్రజల ప్రశంసలందు కుంటోంది. రెండేళ్ల కాలంలో 661 పనులకు గాను 51.74 కోట్ల నిధులు మంజూరు చేశారు. 23 శాతము సాధారణ పనులు (సి.సి రహదారులు,రోడ్లు,భవన మరమ్మతులు తదితర 160 పనుల కోసం 3.88 కోట్లు కేటాయించారు.15 :శాతం షెడ్యూల్ కులాల అభివృద్ధి కోసం 0.84 కోట్లు కేటాయించారు. అలాగే 6శాతం షెడ్యూల్ తెగల సంక్షేమం కోసం 1.08 కోట్లు కేటాయించారు. 15 శాతం మహిళా, శిశు సంక్షేమము కోపం 2.01 కోట్లు, 10 శాతం ఇతర ప్రభుత్వ శాఖల పరిధిలో అభివృద్ధి కోసం 0.46 కోట్లు, 4 శాతం ఆగంతక ఖర్చుల నిమిత్తం (క్రీడలు, పండుగలు, వైద్యం, ప్రజా సంక్షేమం) 0.71 కోట్లు, 15వ ఆర్థిక సంఘం నిధులు ద్వారా రక్షిత మంచి నీటి పథకాల నిర్వహణ వినియోగం వంటి 33 పనుల కోసం 31.36 కోట్లు కేటాయించారు.

అనేకమందికి చేయూత

ప్రతిభావంతులకు ప్రోత్సాహం అందించడంతో పాటు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులలో వున్నవారికి జెడ్పి చైర్మన్ సహాయం అందించారు. మానవతా ద్రుక్పథంతో అనెకమందిని ఆదుకున్నారు. జిల్లా పరిషత్ నిధుల నుంచే కాకుండా ఆయన వ్యక్తిగతంగా కూడా సహాయ సహకారాలు అందించిన సందర్భాలు అనేకం. అర్జెంటీనాలో జరుగబోవు వరల్డ్ స్కేటింగ్ పోటీలు నందు పాల్గొనేందుకు విజయనగరం పట్టణం తోటపాలెం నకు చెందిన చందక వెంకట పవన్ కార్తికేయ కు రూ.2,65,000/- ఆర్థిక సహాయము అందిం చారు. అలాగే నెల్లిమర్ల మండలము ,

చంద్రంపేట గ్రామం నకు చెందిన వెయిట్ లిఫ్టర్ శెనపతి గురునాయిడు కు రూ.100000/- నగదు బహుమతి అందజేశారు. కిడ్నీ సంబందిత వ్యాధి తో బాధ పడుచున్న జొన్నవలస గ్రామానికి చెందిన అట్టాడ రవితేజకు రూ.25,000/- ఆర్థిక సాహాయము అందించారు. క్యాన్సర్ తో బాధపడుచున్న మెరక ముడిదాం మండలం, జి.మర్రివలస గ్రామానికి చెందిన ఎస్.గణపతికు రూ.25,000/- ఆర్థిక సహాయము అందిజేశారు.క్యాన్సర్ తో బాధపడుచున్న మెరక ముడిదాం మండలం, సోమలింగాపురం గ్రామమునకు చెందిన ఎస్. సరస్వతి, %ఎ/శీ% సాంబమూర్తి వారికి రూ.50,000/- ఆర్థిక సహాయమ చేశారు. గరివిడి మండలము తొంద్రంగి గ్రామ నివాసి అయిన జే. మురలిదర్కు వినికిడో పరికరాలను రూ. 0.15 లక్షలతో కొనుగోలు చేసి అందజేశారు. గరివిడి మండలము కొండలక్ష్మిపురం గ్రామానికి చెందిన రెడ్డి మౌనిక, ముగ్గురు పిల్లలకు టెన్నీ కోయిట్ నెట్, రింగ్స్ ను రూ. 0.26 లక్షలతో కొనుగోలు చేసి అంద.శారు. రోడ్డు ప్రమాదములో గాయపడిన పాలకొండల మండలం ఆర్తం గ్రామానికి చెందిన బొట్టా రాజ్ కుమార్,కు మేడికల్ ఖర్చుల నిమిత్తం రూ.0.25 లక్షల రూపాయలు ఆర్థిక సహాయంచేశారు. బ్రెయిన్ వ్యాదితో బాదపడుచున్న గుర్ల మండలము యస్.యన్.అర్. పేట గ్రామానికి చెందిన వార్డు మెంబర్ నక్కల అప్పన్నకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.0.40 లక్షల రూపాయలు ఆర్థిక సహాయము అందించారు. దివ్యాంగుల క్రికెట్ పోటీలలో ఆడేందుకు అవసరమైన క్రికెట్ క్రీడ మెటీరియల్ ను నెల్లి మర్ల మండలం సతివాడ గ్రామానికి చెందిన ఎం.గణేష్ కు రూ.0.46 లక్షల రూపాయలు మేటిరియల్ కొనుగోలు చేసి అందించారు. విజయనగరం మండలం జొన్నవలస గ్రామానికి చెందిన అట్టాడ రవితేజకు మెడికల్ ఖర్చుల రూ.0.40 లక్షల రూపాయలు ఆర్థిక సహాయము చేశారు.

కారుణ్య నియామకాలు

రెండేళ్ల కాలంలో 46 మందికి కారుణ్య నియాయకాలతో జెడ్పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఉద్యోగావకాశాలిచ్చారు. అలాగే జిల్లా పరిషత్ పరిధిలో వివిధ హెూదాల్లో పనిచేసుతన్న 57 మందికి పదోన్నతులు కల్పించారు.

వైకాపా కుట్రలో భాగంగా చంద్రన్న అరెస్ట్

విశాలాంధ్ర- చీపురు పల్లి: ఎన్ని కుతంత్రాలు పన్నినా వచ్చే ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున అన్నారు. చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా చీపురుపల్లిలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షల శిబిరంలో నియోజకవర్గ ఎస్టీ సెల్ కు చెందిన సభ్యులు వరపల శంకర్,కనకరాజు,అప్పల నాయుడు, రామారావు,సత్యం, అప్పయ్యమ్మ,కళావతి, సింహాచలం, కృష్ణ, రాంబాబు, పాపాన్నదొర,గాంధీ,సీతరాజు, దార్ల, చిన్నా,రాంబాబు,అప్పన్న దొర,కన్నబాబు,అధిక సంఖ్యలో దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైకాపా ఓడిపోతుందన్న భయంతో చంద్రబాబునాయుడు పై లేనిపోని, ఆయనకు సంబంధం విషయాల్లో అక్రమ కేసులు, అరెస్టులు డ్రామాలు ఆడుతున్నారన్నారు. అవినీతి మచ్చలేని చంద్రబాబు నాయుడుపై అవినీతి మరకలను వేసేందుకు వైసిపి ప్రభుత్వం కుట్ర పన్నిందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు గట్టి బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమం లో రౌతు కాము నాయుడు, వెన్నె సన్యాసి నాయుడు, పైల బలరాం, గవిడి నాగరాజు, వెంపడాపు లక్ష్మనాయుడు, మండల అప్పలనాయుడు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం

నేడు లచ్చయ్యపేట ఎన్సిఎస్ కర్మాగారం ఎదుట టీడీపీ రిలే నిరాహారీక్షలు

విశాలాంధ్ర-సీతానగరం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ నిర్బంధాన్ని నిరసిస్తూ రిలే నిరాహార దీక్ష శిబిరంను సోమవారం లచ్చయ్యపేట ఎన్సిఎస్ చక్కెర కర్మగారం వద్ద ఏర్పాటు చేస్తున్నట్లు టీడీపీ నాయకులు కొల్లి తిరుపతి రావు, రౌతు వేణు, పిఎస్ఎన్, వంజరాపు గుంపస్వామిలు తెలిపారు. ఈకార్యక్రమంలో టీడీపీ నియోజక వర్గ ఇంచార్జి బోనేల విజయ్ చంద్ర, టీడీపి రాష్ట్ర అధికార ప్రతినిధి ద్వారపు రెడ్డి జగదీష్ తదితర నేతలు పాల్గొంటారని తెలిపారు. పోస్ట్ కార్డు ఉద్యమంను కూడా ప్రారంభించడం జరుగుతుందన్నారు. మండలంలోని టీడీపీ కుటుంబ సభ్యులు తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని కోరారు.

జమదాలలో టీడీపీ నాయకుల జలదీక్ష

విశాలాంధ్ర-పార్వతీపురం: చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా టీడీపీ ఇంఛార్జి బోనెల.విజయచంద్ర ఆదేశాలమేరకు మండలం లోని జమదాల గ్రామంలో జలదీక్ష కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. చెరువులో నడుమ నీటిలో ఉండి చంద్రబాబుకు సంఘీభావాన్ని ప్రకటించారు. తక్షణమే బాబుకు బెయిల్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీడిపి నాయకులు గొట్టాపు. వెంకట నాయుడు, సర్పంచ్ రెడ్డి భారతి, ఎంపిటిసి పెంట శ్రీనివాసరావు గొట్టాపు గౌరీస్వరీ, బోను చంద్రమౌళి లతోపాటు జనసేన నాయకులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాక్టర్ నుండి జారిపడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-సీతంపేట: కలప లోడు తో కొత్తూరు నుండి రాజాం వెళుతున్న ట్రాక్టర్ నుండి రేగిడి ఆమదాలవలస మండలం, మునకలవలస గ్రామనికి చెందిన వంజరపు నారాయణరావు వయసు 65 సంవత్సరాలు ట్రాక్టర్ పై నుండి ప్రమాదవశాత్తు రోడ్ పై పడి ప్రమాద స్థలం లోనే మృతి చెందాడు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు పై సీతంపేట సబ్ ఇన్స్పెక్టర్ నీలకంటారావు కేస్ నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుంది అని తెలిపారు.

చంద్రబాబునాయుడుకు తక్షణమే బెయిల్ మంజూరు చేయాలి

మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు డిమాండ్

విశాలాంధ్ర-పార్వతీపురం: టీడీపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుకు తక్షణమే బెయిల్ మంజూరు చేయాలని పార్వతీపురం నియోజకవర్గ మాజీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు డిమాండ్ చేశారు. ఆదివారం అయన తనస్వగృహంలో విలేకరులతో మాట్లాడారు.క్రమశిక్షణకు మారుపేరైన తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్టు చేసి 14రోజులు రిమాండులో ఉంచడాన్ని వాడ వాడలా ప్రజలు, టీడీపి అభిమానులు, కార్యకర్తలు,నాయకులు ప్రశ్నిస్తున్నారని తెలిపారు. వేలాదిమంది నిరుద్యోగ యువతకు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించిన చంద్రబాబునాయుడుపై ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టీ జైలుకు పంపించడంపై ప్రజలు,అభిమానులు జీర్ణించుకోలేక పోతున్నారని, త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలలో వైసీపీకి బుద్ధి చెబుతారని తెలి పారు. స్వచ్ఛందంగా దీక్షా కార్యక్రమాలకు, నిరసన కార్యక్రమాలకు హాజరు కావడాన్ని ప్రభుత్వం పరిశీ లించాలని తెలిపారు. మచ్చ లేని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును జైల్లో పెట్టినప్పటి నుండి మహిళలు తట్టుకోలేక పోతున్నారని తెలిపారు. ఆయనపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి బెయిల్ మంజూరు చేయాలని ఆయన కోరారు. నియోజక వర్గంలోని జరుగుతున్న దీక్షలకు అనూహ్య స్పందన రావడం గమనార్హమన్నారు.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి

విశాలాంధ్ర -కురుపాం: ఉదయం విశాఖ పట్టణంలో కె.జీ.హేచ్ లోని దుడ్డుఖల్లు పంచాయితీ కొత్తవలస గ్రామానికి చెందిన రెండు నెలల పసిబిడ్డ చనిపోయింది. వాళ్ళ దగ్గర కనీసం చార్జీలకు కూడా డబ్బులు లేకపోవటం వల్ల ఏమిచేయాలో తోచని పరిస్థితిలో ఉంటే కె.జి.హెచ్ స్టాఫ్ ఒకరు కురుపాం నియోజకవర్గం అని తెలుసుకొని ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి కి ఫోన్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే స్పందించి రెండు నెలల పాప అవ్వడం వల్ల కారు బుక్ చేసి వాళ్ళకి భోజనం ఖర్చులకి డబ్బులు ఇచ్చి బిడ్డని గుమ్మలక్ష్మిపురం మండలం దుడ్డుఖల్లు పంచాయతీ కొత్తవలస గ్రామానికి చేరవేయించారు. ఎమ్మెల్యే చూపిన మానవత్వానికి, దయాగుణానికి ఆమెను ఆశీర్వదించగా, గ్రామస్తులంతా ఎమ్మెల్యే పుష్పశ్రీ వాణికి ధన్యవాదాలు తెలియచేశారు.

మక్కువ లో పిడుగు దెబ్బకు 11 మేకలు మృత్యువాత

విశాలాంధ్ర-మక్కువ: మన్యం జిల్లా పార్వతీపురం మక్కువ మండలంలో కోన గ్రామానికి చెందిన యాసయ్య గంగయ్య వెంకటరమణ సత్యం ఐదుగురు అన్నదమ్ములు కలిసి మేకల మేపు కొరకు విజయంపురం గ్రామంలో జీడి తోటల్లో మేపుతుండగా ఆదివారం మధ్యాహ్నం భారీ వర్షంతో పాటూ పిడుగులు పడి 11 మేకలు మృత్యువాతపడ్డాయి. ఈ మేకలు చనిపోవడంతో లక్షల రూపాయలు నష్టపోయామని బాధితులు ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని మీడియాకు తెలియపరిచారు.

బాలల హక్కులకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవ్

రెండవ అదనపు జిల్లా జడ్జి దామోదరావు

విశాలాంధ్ర-బెలగాం : బాలల హక్కులకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని పార్వతీపురం రెండవ అదనపు జిల్లా జడ్జి ఎస్. దామోదరావు అన్నారు. శనివారం పట్టణంలోని జగన్నాథపురం లో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలలను పనిలో చేర్పించుకోవడం చట్ట విరుద్ధమని బాలలను పాఠశాలల్లో చదివించేలా ప్రోత్సహించాలన్నారు. బాలలను పనుల్లో చేర్పించుకుంటే సంబంధిత యజమానిపై చట్టపరమైన చర్యలను చేపట్టడం జరుగుతుందన్నారు. బాలలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆర్థిక అవసరాలను ఆసరాగా తీసుకుని కర్మాగారాల్లో షాపుల్లో మెకానిక్ షెడ్డుల్లో టిఫిన్ సెంటర్లలో పనులలో బాలలను చేర్పించడం సరికాదన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ. రమేష్, సీనియర్ న్యాయవాదులు టి. జోగారావు, జి. వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ బొబ్బిలి సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్ట్ లో

EP.12/2019; O.S. 100/2016

సుద్దపల్లి చంద్రశేఖర్ ... డిక్రీ హోల్డర్.
బత్తుల లక్ష్మి ... జె.డి.ఆర్

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది యేమనగా పై అమలు బకాయి రాబట్టుటకు అమలు షెడ్యూలు ఆస్తిని వేలం వేయుటకు కోర్టు వారు ఆదేశించి యున్నారు. వేలం లో పాల్గొన్న కోరు వారు పై కోర్టులో తే.08.11.2023 ది ఉదయం గం.10.30 ని. లకు హాజరై వేలం ఇస్తియార్ షరతులకు లోబడి పాల్గొనగలరు.

వేలం షెడ్యూలు ఆస్తి

జిల్లా: పార్వతీపురం మన్యం జిల్లా (ఇదివరలో విజయనగరం) మండలం, మున్సిపాల్టీ: సాలూరు వీధి, వాస: దండిగాం రోడ్, దక్షిణ వాస, ఆస్తి స్వభావం : రేకు కప్పు ఇల్లు. డోర్ నెం. 30-117
అస్సెస్మెంట్ నెం. 1092007291.
కొలతలు: తూర్పు పడమర లకు 8 అడుగులు.: ఉత్తర దక్షిణ లకు 30 అడుగులు
హద్దులు :
1. తూర్పు: యీ ఇంటికి సల్లబిల్లి సూర్యనారాయణ గారి ఇంటికి మండడి గోడ
2. దక్షిణ: యీ ఇంటికి కర్రీ నీలకంఠము, గంగరావు గార్ల ఇండ్లకు మండడి గోడ.
3. పడమర: పోస్ట్ ఆఫీసు ఆవరణ గోడ.
4. ఉత్తరం: దండగామ్ రోడ్.

అమీను విలువ : రూ.6,00,000/-
డిక్రీ హోల్డర్. విలువ : రూ: 3,50,000/-
మార్కెట్ విలువ : రూ.2,78,636/-
శ్రీ కోర్ట్ వారి ఆదేశములతో...
తిరుపతి పాణిగ్రాహి
డిక్రీ హోల్డర్ తరపు న్యాయవాది
మొబైల్: 9440180660, 7095952256

శునకాల స్వైర విహారం... ప్రజల్లో భయం భయం

విశాలాంధ్ర-పాచిపెంట: మండల కేంద్రమైన పాచిపెంటలో గుంపులు గుంపులుగా శునకాలు(కుక్కలు) స్వైరవిహారం చేయడంతో ప్రజలు భయాందోళన గురవుతున్నారు. ఏ క్షణాన ఎవరిమీద పడి దాడి చేస్తాయోనని భయంతో ఉన్నారు. ఇక్కడి కుక్కల దాడికి పలువురు ఆసుపత్రుల పాలయ్యారు. రాత్రి సమయంలో అరుపులతో నిద్ర లేకుండా చేస్తున్నాయని మండల ప్రజలు వాపోతున్నారు. చిన్నపిల్లలు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ఒక్కరు కనిపిస్తే చాలు మూకుమ్మడిగా దాడి చేస్తున్నాయని ప్రజలంటున్నారు. మునుపెన్నడూ లేనంతగా ఎప్పుడూ కనిపించని కుక్కలు ఈ గ్రామంలో సంచరిస్తున్నాయని, బయటి ప్రాంతాల నుండి కుక్కల్ని తీసుకువచ్చి ఘాట్ రోడ్డు మీద వదిలేయడంతో సమీపంలో ఉన్న మండల కేంద్రానికి అవి చేరుతున్నాయని గ్రామ ప్రజలు అంటున్నారు. దీంతో రాత్రి సమయంలో దాబాలెక్కి అరుపులతో నిద్రలేకుండా చేయడమేకాక, మేక పిల్లల మీద పడి దాడి చేస్తున్నాయని, ఈక్రమంలో పలు మేక పిల్లల చనిపోతున్నాయని యాదవులు తెలిపారు. కుక్కల బెడదతో రాత్రి సమయాలలో దోమలు కరుస్తున్నా మేకల దగ్గర కాపలా కాయవలసి వస్తుందని యాదవులు తెలిపారు. దాసరి వీధికి చెందిన కసినిబోయిన తిరపతి కి చెందిన 8 మేక పిల్లలపై ఒకేసారి దాడి చేసి చంపేసాయి. దీంతో ఆ కుటుంబీకులు ఆర్థికంగా కుదేలయ్యారన్నారు. ఆర్థికంగా చిన్న కుటుంబం అయినా మేక పిల్లల పెంచుకొని జీవించి కుటుంబాన్ని నెట్టుకొస్తున్న ఆ కుటుంబంపై ఈ కుక్కల దాడి వల్ల ఉపాధి కోల్పోయామని వారు వాపోయారు. కుక్కలను నిరోధించేందుకు అధికారులు చర్యలు చేపట్టే ప్రజల భయాందోళనను తొలగించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

ఎంఈఓ -2 పోస్టుల జీతాల సమస్యపై విద్యాశాఖ మంత్రి బొత్సకు లేఖ

ఎంఈఓల సంఘం జిల్లా అధ్యక్షుడు సామల



విశాలాంధ్ర-పార్వతీపురం: ఎంఈఓ-2 పోస్టుల్లో నియమించబడిన మండల విద్యాశాఖాధికారులకు జీతాల చెల్లింపులో ఏర్పడిన సమస్యను పరిష్కరించాలని కోరుతూ విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు లేఖ రాసినట్లు ఏపీ ఎంఈఓల అసోసియేషన్ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడు సామల సింహాచలం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖలో మరింత చక్కటి పర్యవేక్షణ కొరకు రాష్ట్ర వ్యాప్తంగా 679 మందిని ఎంఈఓ-2 పోస్టులలో నియమించిన సంగతి తెలిసిందే. అయితే వీరికి జూన్ నెల నుండి నాలుగు నెలలుగా జీతాలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని విద్యామంత్రి దృష్టికి, విద్యాశాఖ కమిషనర్ ఎస్ సురేష్ కుమార్ ల దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ఆర్థిక శాఖ తో మాట్లాడుతున్నామని, శాఖాపరంగా లేఖ కూడా రాయడం జరిగిందని, వీలయినంత త్వరగా జీతాలు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కమీషనర్ తెలియచేసారని సామల తెలిపారు. ఈసందర్భంగా ఎంఈఓ 1&2 లకు నిర్దిష్టమైన జాబ్ చార్ట్‌ను విడుదలచేయాలని కోరామన్నారు. అదేవిధంగా కొత్తగా నియమించబడిన ఎంఈఓ 1&2లకు విద్యా పర్య వేక్షణ, పాలనాపరమైన అంశాలపై అవగాహన కల్పించేందుకు కనీసం రెండు రోజులు వృత్యంతర శిక్షణ కూడా కల్పించాలని కోరామన్నారు. తమ లేఖపై స్పందించిన విద్యాశాఖ కమిషనర్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు

విద్యార్థి దశ నుండే సేవా కార్యక్రమాలు చేయాలి : ఉపాధ్యాయుడు నాగరాజు

విశాలాంధ్ర -చీపురుపల్లి: చీపురుపల్లి ఆశయ యూత్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కాలేజ్ బాలికల వసతి గృహం ఆవరణలో జాతీయ సేవా పథకం దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన మరియు నైతిక విలువలు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు డోల నాగరాజు విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ. విద్యార్థులు చదువు తో పాటు సేవా కార్యక్రమాలు వైపు నడవాలని వాటి ద్వారా గ్రామాల అభివృద్ధికి పాటు పడలని, అలాగే చెడు మార్గాల వైపు వెళ్ళకుండా మంచి మార్గం ఎంచుకుని మీ.లక్ష్యం వైపు. ప్రయాణించాలని తల్లిదండ్రులు గురువులు భాధ్యతతో సామాజాన్ని మంచి మార్గం వైపు నడిపించాలని మంచి జీవితాన్ని గడపాలని దానికి అనుకుణంగా మంచి పుస్తకాలు చదవడం ఉన్నత వ్యక్తులు జీవిత చరిత్రలు చదవడం వారిని ఆదర్శంగా తీసుకోవడం పరిపూర్ణమైన వ్యక్తిత్వాన్ని నిర్మించుకోవలని అన్నారు. కార్యక్రమంలో ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ వార్డెన్ యశోద విద్యార్థులు పాల్గొన్నారు.

గణనాధుని అన్న ప్రసాదం వితరణ

విశాలాంధ్ర-బెలగాం: శ్రీ సిద్ధి వినాయకుని ఉత్సవాలు సందర్భంగా చర్చివీధి వివేక్ కాలనీ రామాలయంలో శనివారం 1500 మందికి స్వామి వారి ప్రసాదంగా మహా అన్నదానం కార్యక్రమం వివేక్ కాలనీ ఏక్టివ్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ జీరు నగేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ అన్న దానం కార్యక్రమం ఏక్టివ్ అసోసియేషన్ కార్యదర్శి తాడ్డి రమేష్ పర్యవేక్షణలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఆహార పదార్థాలు అందుబాటులో వుంచారు. మహా అన్నదానం నకు అసోసియేషన్ సభ్యులు గౌతరెడ్డి, రవి, కాళీ, సిద్దు, జగన్, సుబ్బు, బాబ్జీ, కన్నంనాయుడు, శ్రీను, ఎస్.ఎన్.పి కాలనీ, చర్చి వీధి యువకులు సహాయ సహకారాలు అందించి కార్యక్రమం విజయవంతం కావడానికి తోడ్పాటు చేశారు.

ఎస్.కోట శాఖా గ్రంధాలయంలో 'చదవడం మాకిష్టం' కార్యక్రమం

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎస్.కోటలోని శాఖా గ్రంధాలయంలో 'చదవడం మాకిష్టం' అనే కార్యక్రమాన్ని లైబ్రేరియన్ దామోదర శ్రీధర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కథలు చదవడం చెప్పడం, కంప్యూటర్ బేసిక్స్ నేర్పించటం జరిగిందని లైబ్రేరియన్ తెలిపారు. అనంతరం విద్యార్థులు క్యారంబోర్డ్, చదరంగం వంటివి ఆడుతూ ఉల్లాసంగా గడిపారు.

జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం 26కు వాయిదా

విశాలాంధ్ర-విజయనగరం : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మెంటాడ మండలం పిట్టాడలో ఈ నెల 25న నిర్వహించ తలపెట్టిన పైలట్ వైద్య శిబిరాన్ని 26వ తేదీకి వాయిదా వేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.ఎస్.భాస్కరరావు తెలిపారు. రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సెప్టెంబర్ 26న మంగళవారం ఈ శిబిరాన్ని అదే గ్రామంలో యధావిధిగా నిర్వహిస్తామని పేర్కొన్నారు

సీపీఎస్, జీపీఎస్ విధానాలకు వ్యతిరేకంగా ఉపాధ్యాయుల నిరసన

విశాలాంధ్ర-తెర్లాం : మండలంలో ఏపీసీపీ ఎస్ఈ ఏ&ఎఫ్ ఏపీటీఓ ఆధ్వర్యంలో సీపీఎస్, జీపీఎస్ విధానాలకు వ్యతిరేకంగా విజయనగరంలో చేపట్టే శాంతియుత నిరసన కార్యక్రమం చలో కలెక్టరేట్‌కు మండలంలో ఉన్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు హాజరయ్యి జయప్రదం చేస్తారని ఏపీసీపీ ఎస్ ఈ ఏ తెర్లాం శాఖ తరుపున తెలియజేస్తున్నాము అనీ బూరి తవిటినాయుడు అధ్యక్షులు ఏపీసీపీ ఎస్ఈ బత్తిన సురేష్ ప్రధాన కార్యదర్శి, చింత సత్యన్నారాయణ ఆర్థిక కార్యదర్శి ఆదివారం కలిసిన విలేకర్లతో తెలిపారు.

బాబుతో నేను కార్యక్రమానికి అనూహ్య స్పందన : బొనెల విజయ్‌చంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం: బాబుకు మద్దతుగా నియోజకవర్గంలోని పురపాలక సంఘంలో, సీతానగరం, పార్వతీ పురం, బలిజిపేట మండ లాల్లో గత 15రోజులుగా టీడీపినాయకులు, అభిమానులు, కార్యకర్తలతో కలిసి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా చేస్తున్న రిలే నిరాహారదీక్షలకు, వివిధ కార్యక్రమాలకు అనూహ్య స్పందన వస్తుందని పార్వతీపురం నియోజకవర్గ ఇంఛార్జి బోనెల విజయ చంద్ర తెలిపారు. రిమాండు విధించిన కోర్టు తక్షణమే బెయిల్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.అన్ని వర్గాల ప్రజలు చంద్రబాబును విధుదల చేయాలని కోరుతూ నిరసనలో పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొంటున్నట్లు తెలిపారు.వాడ వాడలా టీడీపీ కాకార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున రావడమే గాక జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలవస్తున్నట్లు తెలిపారు. సోమవారం సీతానగరం మండలంలోని లచ్చయ్యపేట వద్ద దీక్షా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.నియోజక వర్గ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు.

న్యాయం నిర్లక్ష్యం చేయబడ్డ చోటే ... అన్యాయం రాజ్యమేలుతుంది...

మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఎక్కడైతే న్యాయం నిర్లక్ష్యం చేయబడుతుందో అక్కడ అన్యాయం రాజమేలుతుందని మాజీ ఎమ్మెల్యే, ఎస్.కోట నియోజకవర్గ ఇంచార్జ్ కోళ్ల లలితకుమారి అన్నారు. చంద్రబాబు నాయుడు, పార్టీ నేతల అక్రమ అరెస్టులు, కేసులను నిరసిస్తూ ఎస్.కోటలోని శ్రీ దారగంగమ్మ ఫంక్షన్ హాల్ వద్ద 12వ రోజు రిలే నిరాహార దీక్షలో నియోజకవర్గంలోని 500 మంది జనసేన & టీడీపీ యువత, నాయకులతో కలిసి నియోజవర్గ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి ఆదివారం కూర్చున్నారు. ముందుగా చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసనగా దేవి జంక్షన్ నుండి దారగంగమ్మ ఫంక్షన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. రిలే దీక్షలో జనసేన జిల్లా పార్టీ ప్రచార కమిటీ సభ్యులు పెదిరెడ్ల రాజశేఖర్, విశాఖ జనసేన పార్లమెంటరీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జొన్నపల్లి సత్తిబాబు, ఎస్.కోట జనసేన నాయకులు గందవరపు సతీష్, వేపాడ మండల జనసేన పార్టీ అధ్యక్షులు సుంకరి అప్పారావు, ఉపాధ్యక్షులు అలమండ రాము, ఎల్.కోట మండల జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, జామి మండల జనసేన పార్టీ అధ్యక్షులు పి.వి.ఆర్.వర్మ రాజు, కొత్తవలస మండల జనసేన పార్టీ నాయకులు బోని రామ గణేష్, లెంక సాయి, రామదాసు కాశీ, పాత సుంకరిపాలెం టీడీపి సీనియర్ నాయకురాలు బెహరా నాగమణి, సంతపాలెం గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు వెలగల నాగరాజు, బందారు దేముడు, కొత్తవలస మండల టీడీపీ తెలుగు యువత అధ్యక్షులు కర్రి చంద్రశేఖర్ రాజు (చిన్నా), లెంక వీరాపాత్రుడు, బెహరా వరహాల రాము, కర్రి రాము, కర్రి అప్పలరాజు, కర్రి లక్ష్మణ, కొరువాడ రమేష్ తదితరులు కూర్చున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ 43వేల కోట్ల రూపాయల ప్రజాధనం లూటీ చేసి, 16 నెలల జైలు జీవితం గడిపిన ఓ సైకో ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అని విమర్శించారు. తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏనాడూ మచ్చ ఎరుగని చంద్రబాబునాయుడుపై రాజకీయ కక్షపూరితంగా, కుట్రపూరితంగా అక్రమ కేసులు నమోదు చేసి, అరెస్టు చేశారన్నారు. ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న ప్రతి సభ్యుడినీ కోరుతున్నా... ఈ దుర్మార్గ, అప్రజాస్వామిక విధానాలపై గొంతెత్తి నినదించండి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని నిలదీయండి అని మాజీ ఎమ్మెల్యే కోళ్ల పిలుపునిచ్చారు. కాగా ఈ సామూహిక రిలే నిరాహార దీక్షలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, జెడ్పీటీసీ అభ్యర్థి భీశెట్టి అరుణ, ఎస్.కోట మండల పార్టీ ఉపాధ్యక్షులు సరిపల్లి రామకృష్ణ, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, మాజీ వైస్ ఎంపీపీ నానిగిరి రమణాజీ, ఎస్.కోట గ్రామ కమిటీ అధ్యక్షులు కొనదం మల్లేశ్వరరావు, క్లస్టర్ కోఆర్డినేటర్ %ఒ% విశాఖ టీడీపీ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాపుగంటి శ్రీనివాసరావు, ఐటీడిపి రాష్ట్ర కార్యదర్శి చక్కా కిరణ్ కుమార్, ఎస్.కోట గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు పొట్నూరు అప్పలరాజు (సాయిరాం), గోపాలపల్లి మాజీ ఎంపీటీసీ వన్న శివరామకృష్ణ, యూనిట్ ఇంచార్జి ఆదారి సూరి అప్పారావు, తిమిడి గ్రామ ఉప సర్పంచ్ బర్ల స్వామినాయుడు, మోపాడ చిన్నికృష్ణ, సిండికేట్ సుబ్బారావు, వసంత వెంకటరమణ, గనివాడ వల్లయ్య, వీరభద్రరావు, మునగపాక అప్పారావు, ఆలుగుబిల్లి శిరికి అప్పారావు మాస్టర్, రాయవరపు సూర్యనారాయణ మాస్టర్, సొంగ కృష్ణారావు, రొంగలి రమణ, యువత పెదగాడ రాజు, హైటెక్ సురేష్, గనివాడ బంగారు నాయుడు, బడిగంటి నాగ రవీంద్ర, భీశెట్టి మోహన్ కుమార్, విశాఖ టీడీపీ పార్లమెంటరీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు మాస్టర్, రాష్ట్ర అయ్యారక సాధికార సమితి కన్వీనర్ బంగారు రమేష్, కొత్తవలస మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎల్లపు సూరిబాబు, పార్టీ ప్రధాన కార్యదర్శి కనకాల శివ, క్లస్టర్ కోఆర్డినేటర్ %ఒ% వీరభద్రపురం పంచాయతీ మాజీ సర్పంచ్ పొట్నూరు వెంకట రత్నాజీ తదితరులు పాల్గొన్నారు.

కట్టడాలు పూర్తయిన ఇళ్లకు, హౌసింగ్ బిల్లులకు దరఖాస్తులా ?

అవినీతి రహిత పాలన అంటే ఇదేనా?

విశాలాంధ్ర-వేపాడ : రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుండి పార్టీలకు అతీతంగా పారదర్శకతతో కూడిన అవినీతి రహిత పాలన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని ఇటు అధికారులతో పాటు అటు ప్రజాప్రతినిధులు బహిరంగ సమావేశాల్లో చెపుతున్నారు. అవినీతి రహిత అంటే ప్రభుత్వ నిబంధనలకు ఏమాత్రం విరుద్ధంగా ఉన్న వాటిని పరిగణనలోకి తీసుకోకూడదు. అలా జరిగితే ఎంతటి అధికారులు నైనా ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చెప్పిన దాఖలాలు లేకపోలేదు. అలాగే ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ నిబంధనల మేరకే అందించాలని అలాంటి వారికి అన్యాయం జరిగితే సహించేది లేదని కూడా పార్టీ సిద్ధాంతాలు లేకపోలేదు. కానీ అధికారి పార్టీ నాయకులమని చెప్పుకుని పార్టీ సిద్ధాంతాలను ప్రక్కన పెట్టి వారి చేతిలో పంచాయితీ అధికారాలు ఉన్నాయని మేము చెప్పింది చేయాల్సిందేనని ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ అధికారులపై ఒత్తిడి తెచ్చిన దాఖలాలు లేకపోలేదు.) మండలంలోని జగ్గయ్యపేట పంచాయితీ పాలకులు తీరుచూస్తే అదే కోవకు చెందుతుంది. మండలంలో అన్ని పంచాయతీల రాజకీయం ఒకటయితే జగ్గయ్యపేట గ్రామ పార్టీ నాయకుల రాజకీయం అందుకు విరుద్ధంగా కనబడుతుంది. జగ్గయ్యపేట గ్రామంలో 15 ఇళ్లకు పైగా ఇప్పటికే కొన్ని స్లాబ్లు వేసేందుకు సిద్ధంగా ఉండగా మరికొన్ని నిర్మాణాలు పూర్తయిన వాటికి నూతనంగా జగనన్న హౌసింగ్ బిల్లులు కోసం దరఖాస్తులు పెట్టినట్టు తెలుస్తుంది. అయితే అధికారులు కొంతమేర దరఖాస్తులను తిరస్కరించేందుకు విముకత చూపుతున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వ నిబంధనల మేరకు ఇల్లు నిర్మించే లబ్ధిదారులు ప్రారంభ దశలో ఖాళీ స్థలం నుంచి జియో టాకింగ్ అనంతరం ఆన్లైన్లో పేరు నమోదు తదుపరి బిల్లులకు అర్హులుగా గృహ నిర్మాణ శాఖ నిర్ధారణ చేస్తుంది. కానీ అవేమి పట్టనట్టుగా అధికారి పార్టీ నాయకులు మని మేము చెప్పినవాటికి బిల్లులు చేయాల్సిందేనని గృహ నిర్మాణ శాఖ అధికారులకు దరఖాస్తులు అందించి ఆన్లైన్ పెట్టాలని ఒత్తిడి చేస్తున్నట్లు తెలుస్తుంది. కాగా అదే జగ్గయ్యపేట గ్రామంలో వైఎస్ఆర్ జగనన్న కాలనీ పేరుతో లబ్ధిదారులకు ఇల్లు మంజూరు చేసి స్లాబ్ లు వరకు ఇల్లులు నిర్మాణాలు చేపట్టిన వాటిపై చెరువు గర్భంలో జగనన్న హౌసింగ్ ఇల్లులు ఎలా నిర్మిస్తారని హైకోర్టులో పిటిషన్ వేసి నిజమైన లబ్ధిదారుల ఇల్లుల నిర్మాణాలు నిలిపివేసిన ఘనత ఆ అధికార పార్టీ నాయకులకు దక్కుతుందని గ్రామానికి చెందిన పలువురు ఆక్షేపిస్తున్నారు. ప్రస్తుత వైయస్ జగన్ పరిపాలనలో సంక్షేమ పథకాలతో గ్రామాలు అభివృద్ధి చెందుతుంటే అందుకు విరుద్ధంగా పార్టీ నాయకులు అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమో వారి విజ్ఞతకే వదిలేయాలి. అయితే జగ్గయ్యపేట గ్రామంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇదివరకే ఇల్లు నిర్మాణాలు పూర్తిచేసిన వాటికి గృహ నిర్మాణ శాఖ అధికారులు ఇల్లు బిల్లులు నిలిపివేస్తారో లేక వారి దరఖాస్తులను ఆన్లైన్ చేసి బిల్లులు చెల్లిస్తారో వేచి చూడాల్సిందే మరి.. ఈ విషయమై హౌసింగ్ ఏఈ గంటానా అప్పలనాయుడుని వివరణ కోరగా.. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నూతన గృహ నిర్మాణాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తుందని అయితే ఇప్పటివరకు ఎటువంటి నిర్మాణాలు చేపట్టరాదని గృహాలు నిర్మించుకునే లబ్ధిదారులు తహసిల్దార్ కార్యాలయంలో ఎల్ పి సి హద్దులతో కూడిన పత్రం పొందాలని తదుపరి దరఖాస్తుల అప్లై చేస్తే జియో టాకింగ్ ద్వారా గుర్తించి పేర్లను ఆన్లైన్ చేయడం జరుగుతుందని తదుపరి ప్రభుత్వ నిబంధనల మేరకు బిల్లులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. 11బి)

జగ్గయ్యపేటలో నిర్మాణం పూర్తయిన ఇల్లు.

స్లాబు వేసేందుకు సిద్ధంగా ఉన్న ఇళ్లు

అవినీతిలో మునిగిన బొత్సానా...నీతులు చెప్పేది...?

- వోక్స్ వ్యాగన్ ఎందుకు ఉత్తరాంధ్ర నుంచి తరలిపోయింది
- టీచర్ల బదిలీల్లో అక్రమాలు తెలియవా?
- మంత్రి సత్తిబాబు వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యం
- టీడీపీ జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున

విశాలాంధ్ర-చీపురుపల్లి: చంద్రబాబు అరెస్ట్ మీద, స్కిల్ డెవలప్మెంట్ అంశంపైన మంత్రి బొత్స సత్యనారాయణ వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని విజయనగరం జిల్లా టిడిపి అధ్యక్షులు, చీపురుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కిమిడి నాగార్జున అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా చీపురుపల్లిలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఆదివారం నాటి దీక్షలకు సంఘీభావం తెలిపిన నాగార్జున మాట్లాడుతూ.. మంత్రి బొత్స ఎన్ని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లకు వెళ్లారు.. ఎన్ని ల్యాబ్ లను పరిశీలించారని ప్రశ్నించారు. "అందులో ఉన్న పరికరాల కోసం ఈయన గానీ, ఇంకెవరైనా అధికారులు గానీ ఆడిట్ చేశారా? ఆనాడు 2 లక్షల మందికి పైగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చామన్నది అబద్దమా? 80 వేల మందికి ఉపాధి కల్పించామన్నది వాస్తవం కాదా.." చెప్పాలని డిమాండ్ చేశారు. ఇవేవీ చేయకుండా కేవలం రాజకీయంగా మాట్లాడదామని అడ్డదిడ్డమైన వ్యాఖ్యలు చేయడం సబబు కాదన్నారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు జాగ్రత్తగా ఉండాలంటూ హితవు చెబుతున్న బొత్స.. కాంగ్రెస్ లో ఉన్నప్పుడు జగన్ రూ.లక్ష కోట్ల అవినీతి చేశారంటూ వ్యాఖ్యానించడం మర్చిపోయారా? అని ప్రశ్నించారు. బొత్స వోక్స్ వ్యాగన్ స్కాం చేయకుండా ఉంటే.. ఆ కంపెనీ ఉత్తరాంధ్రలో ఉండేదని.. మన పిల్లలు అందరికీ ఉపాధి అవకాశాలు లభించేవని తెలిపారు. గతంలో ఆయన హౌసింగ్ మినిస్టర్ గా ఉన్నప్పుడు ఎన్ని ఇళ్లు నిజంగా కట్టించారు.. ఎన్ని ఇళ్లు కట్టకుండా బిల్లులు చేసుకున్నారో తాము మాట్లాడలేమా? అంటూ నిలదీశారు. చివరికి టీచర్లు బదిలీలు కూడా అన్యాయంగా జరుగుతున్నాయన్నారు. బదిలీల కోసం రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల వరకూ చేతులు మారుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. కనీసం కౌన్సిలింగ్ లేకుండా ఎలా చేస్తున్నారని ప్రశ్నించారు. చంద్రబాబు 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఒక ముత్యంలా, నిప్పులా ఉన్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రౌతు కాము నాయుడు, గవిడి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బైక్ ర్యాలీ : సీపీఎం

విశాలాంధ్ర-కురుపాం: స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వ్యతిరేకించి కాపాడుకుందాం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు అన్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం సిపిఎం పార్టీ చేపట్టిన బైక్ యాత్ర ఆదివారం కురుపాం నియోజకవర్గానికి చేరుకుంది . తొలుత కురుపాం పెట్రోల్ బంకు నుంచి రావాడ జంక్షన్ వరకు బైక్ యాత్ర నిర్వహించి అనంతరం అక్కడ సభను సభాధ్యక్షులు ఎం. రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ వల్లే ఉత్తరాంధ్రలో వలసలు తగ్గాయనని ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న స్టీల్ ప్లాంట్ ను మోడీ సర్కారు ప్రైవేటీకరణ చేయాలని నిర్ణయించడం దుర్మార్గమని ఉక్కు పరిశ్రమకు సొంత గనులు కేటాయించకుండా తీవ్ర అన్యాయం చేస్తోందని, ఆదానీ పోర్టుకు ఉపయోగపడేలా స్టీల్ ప్లాంట్ ను మార్చేసిందన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ కుట్రలకు పాల్పడుతుంటే రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన నోరు మెదపడం లేదని విమర్శించారు. అనంతరం స్టీల్ ప్లాంట్ యూనియన్ అధ్యక్షులు పి. కృష్ణారావు మాట్లాడుతూ ప్రభుత్వరంగ సంస్థలు కాపాడవలసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కొక్కటినీ ప్రయివేట్ పరం చేస్తున్నాయని విమర్శించారు. బైక్ యాత్ర ముగింపు సందర్భంగా విశాఖలో ఈనెల 29న నిర్వహించనున్న బహిరంగ సభకు అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.లోకనాదం, విశాఖ జిల్లా కార్యవర్గ సభ్యులు జగన్, స్టీల్ ప్లాంట్ జనరల్ సెక్రెటరీ కె.ఎం. శ్రీనివాస్ , స్థానిక సిపిఎం పార్టీ నాయకులు కోలక అవినాష్, ఎం. శ్రీనివాసరావు, కొల్లి గంగ నాయడు, తిరుపతిరావు,సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఐఫా మహాసభలను విజయవంతం చేయాలి



విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : దేశ రాజధానిలో ఢిల్లీలో రెండు రోజులపాటు జరిగే అఖిలభారత ప్రగతిశీల మహిళా సంఘం తొమ్మిదో జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ ఐఫా కార్మిక సంఘాలు శుక్రవారం సీతంపేట, పాలకొండలో సభ్యత్వాలు నమోదు చేశారు. ఢిల్లీలో సెప్టెంబర్ 31 అక్టోబరు ఒకటో తేదీ వరకు జరిగే సభలను విజయవంతం చేయాలని కొండ్ర ప్రమీల కార్మిక నాయకులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కొండ్ర ప్రమీల శశిరేఖ , కార్మిక సంఘ నాయకులు పి సంఘం మాన్యం జిల్లా ఐర్ల జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్యదర్శి రమణ శ్రీనివాస్ పాల్గొన్నారు.

అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది...

జనసేన నేత గురాన అయ్యలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : అన్ని దానాల కన్నా అన్నదానం చాలా గొప్పదని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు.ఆదివారం హుకుంపేట లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా వినాయక మండపం లో గణనాథునికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనకు ఘన స్వాగతం పలికి సత్కరించారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ.. యువత ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవా దృక్పథం అలవడుతుందని, వీధుల్లో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో జరుపుకుంటూ లోక క్షేమం కోసం పూజలు, అన్నదానాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు. యువత సామాజిక అవగాహన కలిగి ఉండాలని, యువత తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో యువత సరైన నాయకుడికి మద్దతు తెలిపి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. యువత ముందడుగు వేస్తే విజయమే తప్ప అపజయము అనే మాట ఉండబోదని వెల్లడించారు. యువతకు తన సంపూర్ణ సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు, స్థానికులు మణి, కిరణ్, మధు, తరుణ్, బాలుచెక్రి,రవి, వెంకటేష్, జాఫర్, దినకర్, శ్యామ్, మౌళి పందు, గణేష్, జన సైనికులు ఎం.పవన్ కుమార్, వజ్రపు నవీన్‌కుమార్, సాయి, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేసి సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

విశాలాంధ్ర-నెల్లిమర్ల: అధికారులు సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. నెల్లిమర్ల మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ అంబళ్ల సుధారాణి అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల పనితీరుపై ఎమ్మెల్యే సమీక్షించారు. ఈ సందర్భంగా ఆర్ డబ్ల్యుఎస్ శాఖ సమీక్షలో భాగంగా అలుగోలు, కొండగుంపాంలో ఇంటింటా కుళాయిలు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు చేపట్టాలని వైస్ ఎంపీపీ సారిక వైకుంఠం ప్రశ్నలు లేవనెత్తారు. టెండర్లు ప్రక్రియ పూర్తి చేస్తామని జెఇ సమాధానమిచ్చారు. అలాగే దన్నానపేట విఆర్ఓ పనితీరు బాగులేదని సర్పంచి చిరంజీవి చెప్పారు. అలాగే విద్యుత్ శాఖ సమీక్షలో బొప్పడాం, కొండగుంపాం విద్యుత్ పోల్స్ వేయాలని అలాగే సతివాడ, కొండగుంపాంలో లోఓల్టేజ్ సమస్య పరిష్కరించాలని ఆయా గ్రామాల సర్పంచులు కోరారు. ప్రజాప్రతినిధులు లేవనెత్తిన సమస్యలను నోట్ చేయాలని ఎఇని ఎమ్మెల్యే ఆదేశించారు. ఆయా గ్రామాలలో విద్యుత్ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే చెప్పారు. సమావేశంలో జెడ్పీటీసీ గదల సన్యాసినాయుడు, ఎంపీడీఓ రామారావు, తహశీల్దార్ ధర్మరాజు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి

ఎంపీపీ పీరుబండి హైమావతి

విశాలాంధ్ర-గంట్యాడ: గంట్యాడ మండల పరిషత్ కార్యాలయంలో రెండవ వార్షికోత్సవ సందర్భంగా ఎంపీపీ పీరు బండి హైమావతి తన పదవీ కాలాన్ని రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంపీటీసీలు సర్పంచులుఅధికారులు అభిమానులు గజమాలలు, పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ హైమావతి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరము కృషి చేస్తున్నామని అన్నారు దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని ప్రజలు అభివృద్ధి చెందుతున్నారంటే దీనికి కారణం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు గాంధీజీ కలలు గన్న నిజమైన గ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చారని అన్నారు పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు ప్రజలకు అందు తున్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని మరల జగన్మోహన్ రెడ్డిని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పీరు బండి జైహింద్ కుమార్ జడ్పిటిసి సభ్యులు వర్రి నరసింహమూర్తి వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు నారాయణ మూర్తి రాజు వైస్ ఎంపీపీ సుంకరి సుజాతమండల పార్టీ అధ్యక్షులు రంది రామునాయుడు పిఏసిఎస్ అధ్యక్షులు లచ్చిరెడ్డి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వంగరలోని పలు గ్రామాల్లో రోడ్లు మీదుగా పారుతోన్న మురుగు నీరు

- దుర్గంధమయంగా గ్రామాలు
- పట్టించుకోని అధికారులు -ఇబ్బందుల్లో జనాలు

విశాలాంధ్ర-వంగర : వంగర మండలంలో గల ఎం.శీతరాంపురం, తలగాం, కొప్పర గ్రామాల్లో కాల్వలుపూర్తిగా మురుగు నీటితో నిండిపోతున్నాయి. నీరు వెళ్లే దారిలేక మురుగుతో నిండిన కాల్వలు ఒకవైపు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక రోడ్లపైనే ఆ మురుగునీరు ప్రవహిస్తూ ఒకపక్క కాలువల్లో పేరుకుపోయిన చెత్త మరోవైపు గ్రామాల్లో రోడ్డుపైనే మురుగునీరు పారుతుండటంతో ప్రజలు ఈ దుర్గంధానికి పలు ఇబ్బందులు పడుతున్నారు. గల మురుగును వెంటనే తొలగించకపోవటం, దీనికి వర్షాలు తోడు కావటం వల్ల మురుగు నీరు గ్రామాల్లో తాండవ మాడుతోంది. ఈ గ్రామాలన్నీ మురుగు నీటితో నిండిపోవటం వల్ల మురుగునీరు రోడ్లు మీదుగా ప్రవహిస్తూ ప్రజలు రోడ్లు మీదకు రావడానికి భయపడుతున్నారు. రోడ్డుపై నడవటానికి, కంపు కు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నీరు రోడ్డు మీదనుండి యు ప్రవహిస్తున్నప్పటకీ పట్టించుకొనే నాధుడే కరువయ్యారన్న ఆరోపణలు వినిపిస్తు న్నాయి. ఎం.శీతా రాంపురంలో చూస్తే,గ్రామ సచివాలయం పక్కనే ఉన్నటువంటి మురుగు కాల్వ నుండి నీరు రోడ్డు మీదనుండి యే ప్రవహిస్తున్న ప్పటకీ కనీసం సచివాలయ సిబ్బంది కానీ,పంచాయతీ,మండల స్థాయి అధికారులు ఏఒక్కరూ కూడా అటువైపు చూసి పట్టించు కోవటం లేదన్నది స్పష్టంగా కనిపిస్తోంది. ఈ కాల్వ పక్కనే ప్రభుత్వ హాస్టల్ ఉంది.ఈ మురుగు కంపు,దోమకుతో హాస్టల్ విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ పట్టించుకొనే దాతే కరువయ్యారన్న విమర్శలున్నాయి.అంతే కాకుండా అదే గ్రామంలో ఒక వీది నుండి, మరో వీధిలోకి వెళ్లే రహదారి పూర్తిగా నిత్యం మురుగు నీటితో నిండి ఉన్నప్పటికీ, మురుగుకాల్వను దాటుకుని హైస్కూల్, హాస్టల్ వైపు గల వీధుల్లో ఉన్నటువంటి వారు మురుగు నీటిలో నుండియే నిత్యం దాటుకొని వెళ్లాల్సిన పరిస్థితి. ఈ మురుగులో నుంచి వెల్లటం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురికావలసి వస్తోందని ఆ గ్రామ ప్రజలు మండిపడు తున్నారు.ఈ గ్రామం పరిస్థితి ఈ విధంగా ఉండగా,తలగాం గ్రామంలో కాల్వలు పరిస్థితి ఇదేవిధంగా కనిపిస్తుంది. గ్రామంలో కనిపిస్తుంది. గ్రామంలో ఏ చిన్న వర్షం కురిసినా గ్రామంలో గల అంగన్వాడీ భవనం వద్దను మురుగు నీరు నిల్వ ఉండటం, దీనివల్ల ప్రజలు ఇబ్బందులను పట్టించుకోవటం లేదన్న ఆరోపణలున్నాయి. అదేవిధంగా మండలంలో కొప్పర గ్రామంలో కాల్వలు గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తుండటం తో కాల్వలు నీరు వీదుల్లోకి,ఇళ్ల ముందుకు కూడా మురుగు నీరు ప్రవేశించటం వల్ల ప్రజలు ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్ననూ,పట్టించుకున్న నాథుడే లేరన్న ఆరోపణలున్నాయి. ఈ గ్రామాల్లో ఇటీవల కురుస్తున్న వర్షాలకు గ్రామాల్లో మురికి కాల్వలు నిండి పోయి ఇవి కాల్వలా, మురికి కూపంలా తయారయ్యాయి. మండలంలో నికొప్పర గ్రామ పంచాయతీ లోవీధులు,కాల్వలు అవీ,ఇవీ అనకుండా అంతటా మురుగుతో నిండి పోయిభరించలేని వాసనతో ప్రజలు ఇబ్బందులు వర్ణతీతంగావున్నాయి. ఇలాంటి పరిస్థితి గ్రామంలో ఉన్నప్పటికీ ప్రజలు పడుతున్న ఇబ్బందులను నాయకులు, అధికారులు పట్టించుకోకపోవటం తోఆ గ్రామ ప్రజలు మండిపడుతున్నారు.ఈ గ్రామంలో ఏ వీధి,వాడ ఎక్కడ చూసినప్పటకీ బురద మయంగా దుర్గంధ మైన వాసనతోగ్రామ ప్రజలు ఇబ్బందిలుపడుతున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో ఉన్నప్పటికీ అధికారులు, సచివాలయ సిబ్బంది నిత్యం ఆ వీదుల్లో నుంచే వెళ్తున్న ప్పటకీ వారు కూడా పూర్తిగా పట్టించుకోవటం లేదనిమండిపడుతున్నారు. గ్రామంలోమురుగు కాల్వలు వెడల్పుగా ఇళ్లకు ఆ నించి నిత్యంఉండటం, మురుగుతో కాల్వలు నిండి పోయి ,ఆకాల్వల్లో మురుగు వెల్లే సరియైనమార్గం ను ఏర్పాటు చేయకపోవడం వల్ల ఆ మురుగు బయటకుపోయేందుకు సరియైన మార్గం లేక పోవటం, మురుగునీరు ఎటూ వెళ్ళకుండా కాల్వల్లో నిల్వ ఉండడం వల్ల ఆ మురుగు కంపు కొడుతున్న ప్పటకీ, ఆ మురుగును గ్రామ పంచాయతీ తొలగించపోవటం వల్ల ప్రజలు మండిపడుతున్నారు.ఇలాంటి పరిస్థితి లో ప్రజలు మ్రగ్గిపోతున్నారు.

20 కోట్ల వ్యాపార క్లబ్‌లో విజయనగరం డిసిఎంఎస్

చైర్ పర్సన్ డాక్టర్ అవనాపు భావన

విశాలాంధ్ర - విజయనగరం : ఉమ్మడి విజయనగరం జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ద్వారా 2022-23 ఆర్థిక సంవత్సరంలో 20 కోట్ల 68 లక్షల రూపాయల వ్యాపారం నిర్వహించామని, 26 లక్షల 24 వేల రూపాయలు నికర లాభాన్ని ఆర్జించామని డిసిఎంఎస్ చైర్ పర్సన్ డాక్టర్ అవనాపు భావన అన్నారు. ఆదివారం విజయనగరం జిల్లా డిసిఎంఎస్ కార్యాలయంలో చైర్ పర్సన్ డాక్టర్ అవనాపు భావన అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో 20 కోట్ల రూపాయల పైగా వ్యాపారం నిర్వహించే డిసిఎంఎస్ లు అయిదు ఉండగా, అందులో విజయనగరం కూడా ఉండడం సంతోషదాయకమన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, డీసీఎంఎస్ డైరెక్టర్లు, పి.ఎ.సి.ఎస్ పాలకవర్గాల సహాయ సహకారాలతో, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ని లాభాల బాటలో నడపగలుగుతున్నామని డాక్టర్ అవనాపు భావన అన్నారు. అందరి సహకారంతో డిసిఎంఎస్ ను అభివృద్ధి బాటలో నడుపుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు వ్యాపారాన్ని మరింత పెంచేందుకు సభ్యుల సహకారంతో కృషి చేస్తున్నామన్నారు. గతంలో నిలిచిపోయిన విత్తనాలు, ఎరువుల అమ్మకాలను పునరుద్ధరించి రైతులకు సరసమైన ధరకే విక్రయిస్తూ మేలు చేయగలుగుతున్నామన్నారు . మార్కెట్ ధర కంటే తక్కువగా విద్యార్థిని, విద్యార్థులకు లేపాక్షి బ్రాండ్ నోటు పుస్తకాలు అందజేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆదేశాలు మేరకు డీసీఎంఎస్ ప్రాంగణంలో జనరిక్ మెడికల్ షాపు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు. మరింత అభివృద్ధి బాటలో డిసిఎంఎస్ ను నడిపేందుకు అన్ని వర్గాల సహకారాన్ని ఆమె అభ్యర్థించారు. డిసిఎంఎస్ ను ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల చట్టం 1964 సెక్షన్ 116 %జ% నుండి ప్రభుత్వాన్ని మినహాయింపు కోరడానికి, సిబ్బంది జీతభత్యాలు, ఇతర ప్రతిపాదనలను సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి టి.రామారావు గారు, సహకార శాఖ అధికారి అప్పలనాయుడు గారు, మార్క్ ఫెడ్ డి.ఎం విమల గారు, డిసిఎంఎస్ బిజినెస్ మేనేజర్ బి.వి.ఎస్ సాయికుమార్ గారు, డైరెక్టర్లు పి.రామకృష్ణ గారు, పి.నారాయణమూర్తి గారు, వి.శ్రీరాములునాయుడు గారు, ఎస్. సన్యాసినాయుడు గారు, బి.బంగారు నాయుడు గారు, ఎం.శ్రీకాంత్ గారు, సహకార సంఘాల ప్రతినిధులు, డిసిఎంఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నూతన పద్ధతులతో ప్రకృతి వ్యవసాయం

విశాలాంధ్ర - వేపాడ : ప్రకృతి వ్యవసాయం జిల్లా అలర్ట్ యంత్రాంగం, మండలస్థాయి సిబ్బంది నిరంతర సహకారంతో మండలంలో ప్రకృతి వ్యవసాయం కొత్త పుంతలు తొక్కుతోంది.తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధిస్తున్న రైతాంగం అంచెలంచెలుగా ఈ లాభదాయక వ్యవసాయంపై ఆకర్షితలవుతున్నారు. ప్రకృతి సిద్ధమైన ఎరువుల తయారీలో శిక్షణ పొందుతూ వాటిని వారే స్వయంగా తయారు చేస్తూ రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గిస్తూ వస్తున్నారు. తద్వారా తెగుళ్ళు, పురుగుల నివారణకు స్వయంకృషితో తయారుచేస్తున్న కషాయాలను వినియోగిస్తూ ఆరోగ్య కరమైన పంటలను పండిస్తున్నారు. మండలంలోని 27గ్రామ పంచాయతీల్లో 29గ్రామ సంఘాల ద్వారా ప్రకృతి వ్యవసాయం దిగ్విజయంగా జరుగుతోంది. అలాగే 4వేల 948.76ఎకరాల్లో 4వేల 812మంది రైతన్నలు ప్రకృతి వ్యవసాయం లాభసాటిగా ఆరోగ్యకరమైన పంటలు పండిస్తూ అందరికి ఆరోగ్యాన్ని పంచుతున్నారు. ముఖ్యంగా మండలంలోని రైతాంగం వరి, అపరాలు, వేరుశెనగ, మామిడి, కూరగాయలు వంటి పంటలను పండిస్తూ అధిక లాభాలను ఆర్జిస్తున్నారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్న ప్రకృతి వ్యవసాయం నార్త్ జోన్ ఆర్టిఓ హేమసుందర్, మండల యాంకర్ సన్యాసమ్మ, ఐసిఆర్పీలు రైతులకు తగు సూచనలు చేస్తూ వారి సమక్షంలో పలు రకాల కషాయాలు, జీవామృతం, ఘన జీవామృతం వంటివి తయారు చేయించడమే కాకుండా సిమెంట్ నందలతో కూడిన పిట్స్ ను కూడా తయారు చేయించి వాటి వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించి అద్భుత ఫలితాల సాధనలో విజయవంతం కావడం విశేషం. అలాగే రైతులందరూ ప్రకృతి వ్యవసాయంపై ఆకర్షతులయ్యే విధంగా క్షేత్ర స్థాయిలో ప్రజాప్రతినిధులకు కూడా భాగస్వామ్యం కల్పించడం ద్వారా రైతుల్లో నమ్మకాన్ని పెంచుతున్నారు. ఏయే తెగుళ్ళకు ఏయే కషాయాలు వాడాలి వాటిని ఎలా తయారు చేయాలి అన్న విజ్ఞానాన్ని అందిస్తు రైతులను అప్రమత్తం చేయడంలో ప్రకృతి వ్యవసాయం సిబ్బంది చేస్తున్న కృషి అనిర్వచనీయమని చెప్పక తప్పదు. ఆవు పేడ, ఆవు మూత్రం, ప్రకృతి సంపదైన వివిధ రకాల ఆకులను ఉపయోగించి కషాయాలు ఎలా తయారు చేయవచ్చో వంటి అంశాలను రైతులు క్షుణ్ణంగా తెలుసుకోవడం వల్ల మంచి ఫలితాలను రాబడుతున్నారు. మామిడిలో అంతరపంటలు, బాటలు తయారు చేసిన వరిలో జీవామృతం వేయడం, వరిలో కాలి బాటలు వేయడం, వరిలో వీడింగ్ చేయడం వల్ల అన్ని రకాల పంటల్లో అధికదిగుబడులు సాధించడంలో రైతులు విజయవంతమవుతున్నారనడంలో సందేహం లేదు.

నిరసన దీక్షలో పాల్గొన్న ఎస్టీ సోదరులు

విశాలాంధ్ర - మెరకముడిదాం : విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, చీపురుపల్లి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ కిమిడి నాగార్జున ఆధ్వర్యంలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా ఆదివారం నాడు చీపురుపల్లి నియోజకవర్గ కేంద్రంలో జరిగిన నిరసన దీక్షలో మెరకముడదాం మండలానికి చెందిన గరుగుబిల్లి, గాదిల మర్రివలస, కొండ లావేరు పంచాయతీల ఎస్టీ సోదరులు నిరసన దీక్షలో పాల్గొన్నారు. నిరసన దీక్షకు సంఘీభావంగా అధిక సంఖ్యలో గిరిజన సోదరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాడ్డి సన్యాసి నాయుడు, ప్రధానకార్యదర్శి కెంగువ ధనుంజయ, తెలుగు యువత అధ్యక్షులు చల్లా శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రా యూనివర్సిటి స్పోర్ట్స్ బోర్డ్ కమిటీ మెంబరుగా డాక్టర్ భార్గవరామ్ నియామకం

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఆంధ్రా యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ కమిటీ మెంబరుగా డాక్టర్ వరలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ అయినటువంటి డాక్టర్ ఆదిరెడ్డి భార్గవ రామ్ నియమించబడినట్లుగా నియామక పత్రాన్ని యూనివర్సిటి వైస్ ఛాన్సలర్ ప్రొఫిసర్ పీవీజీడీ ప్రసాద్ రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొ" ఎన్.విజయ మోహన్, డీన్ ప్రో" ఎ.పల్లవి నియామక పత్రం అందజేశారని ప్రిన్సిపాల్ భార్గవ రామ్ ఆదివారం తెలియజేసారు. ఆంధ్రా యూనివర్సిటీ కమిటీ మెంబరుగా నియమితులైన భార్గవ రామ్ ని డాక్టర్ వరలక్ష్మి వ్యాయామ కళాశాల యాజమాన్యం డాక్టర్ పొట్నూరు వరలక్ష్మి, డైరెక్టర్ కొలపర్తి రాజేంద్ర ప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డైట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వెంకటరమణ, వరలక్ష్మి స్కూల్ ప్రిన్సిపాల్ కండిపల్లి రమేష్, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

రిషింగి లో అన్న సంతర్పణ

విశాలాంధ్ర - వంగర : వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నాడు మండలంలో గల రుషింగి గ్రామం లో అన్న సమారాధన జరిపించారు. హైదరాబాదులో ప్రముఖ కంపెనీలో డైరెక్టర్ గా పని చేస్తున్న శ్రీలంక రామకృష్ణ, పుష్పలత దంపతులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమం లో సుమారుగా 2000 వరకూ ఆ గ్రామ, చుట్టు సమీపాన నున్నటువంటి గ్రామాల ప్రజలు వినాయకుని అన్న ప్రసాదాన్ని ఆరగించారు.ఈ కార్యక్రమంలో రుషింగి గ్రామ పెద్దలు ఎలకల శ్రీనివాసరావు, అన్న నాయుడు దుర్గాప్రసాద్, ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఎలకల సాయికిరణ్ బెవర దేవి ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

మామిడిబంధ కాలనీలో భారీ అన్న సమరాధన

విశాలాంధ్ర - గజపతినగరం : మండలంలోని పురిటి పెంట మామిడి బంధ కాలనీ లో వినాయక నిమజ్జనం కార్యక్రమం శనివారం రాత్రి జరిగింది అనంతరం ఆదివారం కాలనీవాసులు గజ్జల రాము ఆధ్వర్యంలో భారీ అన్న సమరాదన కార్యక్రమం చేపట్టారు పురిటిపెంట న్యూ కాలనీ మావిడి బంధ కాలనీ వాసులతోపాటు చుట్టుపక్కల గల పలు వీధుల్లో భక్తులు సుమారు వెయ్యి మంది విచ్చేసి అన్న సమారాధన కార్యక్రమం చేపట్టారు

శ్రీదారగంగమ్మతల్లికి రూ.80వేల విలువైన వెండి ముఖరూపం వితరణ

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఎస్.కోట గ్రామదేవత, శ్రీదారగంగమ్మతల్లి శిలా విగ్రహానికి అలంకరించడానికి గాను రూ. 80వేల విలువైన వెండి ముఖరూపాన్ని ఎస్.కోట చుక్కవీధికి చెందిన అమ్మవారి భక్తులు బసవబోయిన గౌరి, మంగమ్మ ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ పొలమరశెట్టి రామకృష్ణ చేతుల మీదుగా ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా శిల రూపంలో ఉన్న శ్రీదారగంగమ్మ తల్లికి వెండి ముఖ రూపాలను అలంకరణ చేశారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు అగ్నిహొత్రం రాజగోపాలాచార్యులు అమ్మవారికి అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ నాగేంద్ర, భక్తులు, బోర్డు డైరెక్టర్లు పాల్గొన్నారు.

కోచ్ శ్రీరాములుని కలిసిన అంతర్జాతీయ అథ్లెట్ పైడిరాజు

విశాలాంధ్ర - శృంగవరపుకోట : ఇటీవల ఆగస్టు 19, 20 తేదీల్లో శ్రీలంకలో జరిగిన ఇంటర్నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ 400 మీటర్ల పరుగు పందెంలో భారతదేశం తరపున విజయనగరం జిల్లా సాలూరు మండలం, మామిడిపల్లికి చెందిన కనకల పైడిరాజు పాల్గొని సిల్వర్ మెడల్ సాధించిన విషయం మనందరికీ తెలిసిందే. ఆమె హైస్కూల్ స్థాయి నుంచి ఈ స్థితికి చేరుకోవడానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిన తన గురువు డాక్టర్ పొట్నూరు శ్రీరాములును ఎస్.కోటలోని ఇంటి వద్ద పైడిరాజు, ఆమె భర్త జరజాపు గణపతి ఆదివారం కలిసారు. ఈ సందర్భంగా శ్రీరాములు పైడిరాజును అభినందించారు. ఆమెకు పెళ్లి అయిన తర్వాత కూడా క్రీడల సాధనకు పూర్తిగా సహాయ సహకారాలు ఇస్తున్న భర్త గణపతిని మెచ్చుకొన్నారు. అథ్లెట్ పైడిరాజు మాట్లాడుతూ మీరు నా చిన్నతనం నుండి క్రీడలపై వేసిన పునాది నేటికీ చెక్కుచెదరలేదని, మీరే గాని ఆనాడు మా పాఠశాలకు వ్యాయామ ఉపాధ్యాయులుగా రాకుండా ఉండుంటే మా జీవితాలు వేరే విధంగా ఉండేవని.. మీ దయవలన మా మామిడిపల్లి క్రీడా గ్రామంగా రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ సాయిలో మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్నామని గుర్తు చేశారు. అనేకమంది క్రీడాకోటాలో ఉద్యోగస్తులుగా స్థిరపడ్డామని, నా ఆజన్మాంతం మీకు రుణపడి ఉంటానని వ్యాఖ్యానించారు. పైడిరాజు ప్రస్తుతం విశాఖపట్నం గీతం డెంటల్ కాలేజీలో ఏఎన్ఎంగా ఉద్యోగం చేస్తోంది. కాగా గీతం కాలేజీ యాజమాన్యం కూడా పైడిరాజు క్రీడల్లో రాణించడానికి ఎంతగానో సహాయ సహకారములు అందిస్తున్నారని కోచ్ శ్రీరాములు గీతం యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

'ప్రభుత్వ అణిచివేత ధోరణి సరికాదు'

విశాలాంధ్ర - శృంగవరపుకోట : రాష్ట్ర ప్రభుత్వ అణిచివేత ధోరణి సరికాదని ఏఐటీయూసీ అనుబంధ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి మద్ది మాణిక్యం ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈనెల 25వ తేదీన అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్, పలు సంఘాలు ఉమ్మడిగా విజయవాడలో మహాధర్నా కార్యక్రమం చేపట్టబోతున్న తరుణంలో మాణిక్యంని స్థానిక పోలీసులు ఆదివారం హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మాణిక్యం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మా సభ్యులు విజయవాడ చేరకుండా పోలీసులు ఉదయం నుండి మా ఇళ్ళ చుట్టూ పహారా కాస్తు మమ్మల్ని హౌస్ అరెస్ట్ చేయడాన్ని తప్పుబట్టారు. ఉద్యమాలు చేయకపోతే ప్రభుత్వం స్పందించడం లేదని, ఉద్యమాలు చేయదలిస్తే అణచివేసే విధంగా ప్రభుత్వం తీరు ఉంటోందని దుయ్యబట్టారు. మా న్యాయమైన డిమాండ్లు సాధించుకోవాలంటే మరి ఏ మార్గంలో మేము వెళ్లాలని ప్రశ్నించారు. హౌస్ అరెస్టులు చేయడం పోలీస్ శాఖ వారికి తగదన్నారు. ఈ అరెస్టులను మేము తీవ్రంగా ఖండిస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వం ఇప్పటికి మా ఉద్యమాలు అణచివేయవచ్చు, కానీ మా డిమాండ్ల సాధనకై మేము పోరుబాట తప్పదని హెచ్చరించారు. పక్కనున్న తెలంగాణ ప్రభుత్వానికి ఉన్న స్పందన కూడా ఆంధ్ర ప్రభుత్వానికి లేకపోవడం గమనార్హమని, మా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇచ్చేవరకు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించే వరకు, అనవసరమైన యాప్లు తొలగించేంతవరకు, మా డిమాండ్లన్నీ ప్రభుత్వం నెరవేర్చే వరకు భవిష్యత్తులో ఉద్యమ బాట తప్పదని జిల్లా ప్రధాన కార్యదర్శి మద్ది మాణిక్యం స్పష్టం చేశారు.

మహిళలకు కోలాటం చిడతల పంపిణీ

హర్షం వ్యక్తం చేసిన కోలాటం మహిళలు

విశాలాంధ్ర - వేపాడ : మండలంలోని పాటూరు సచివాలయం పరిధిలోని ముకుందపురం గ్రామానికి చెందిన 30 మంది మహిళలకు పాటూరు గ్రామ సర్పంచ్ కోట్యాడ వెంకటలక్ష్మి, రమణమూర్తి దంపతులు, ఎంపీటీసీ ద్వారపూడి మంగమ్మలు మహిళల కోలాటానికి చిడతలు పంపిణీ చేశారు. అయితే ముకుందపురం గ్రామ మాజీ సర్పంచ్ జామి అప్పలనాయుడుకి గ్రామంలో మహిళలు కోలాటం నేర్చుకోవాలని ఆసక్తి చూపడంతో సింహాచలం దేవస్థానంలో పనిచేస్తున్న మింది లీలావతిచే మహిళలకు కోలాటం నేర్పిస్తున్నారు. అలాగే అప్పలనాయుడు విన్నపం మేరకు పార్టీలకు అతీతంగా కోలాటం నేర్చుకుంటున్న మహిళలకు కోలాటం చిడతలు పంపిణీ చేయాలని అడుగగా కోలాటం చిడతలు పంపిణీ చేయడం ఆనందంగా ఉందని ముందు ముందు కోలాటం నేర్చుకొని వారి ప్రతిభను వెలికి తేవాలని అలాగే మహిళలకు కావలసిన కోలాటం దుస్తులను తన సొంత నిధులతో సమకూరుస్తానని పాటూరు సర్పంచ్ దంపతులు వెంకటలక్ష్మి రమణ మూర్తులు హామీ ఇచ్చారు. దీంతో ముకుందపురం గ్రామస్తులు పాటూరు సర్పంచ్ దంపతులను అభినందించారు.

ఆయుర్వేద వైద్యంతో మెరుగైన ఫలితాలు

విశాలాంధ్ర - బెలగాం : ఆయుర్వేద వైద్యంతో దీర్ఘకాలిక రోగాలకు మెరుగైన ఫలితాలు ఉంటాయని సీతానగరం మండలం బూర్జ ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి వైద్యాధికారిణి డాక్టర్ టి. హేమాక్షి అన్నారు. ఆయుష్మాన్ భవః లో బాగంగా ఆయుష్ మేళా, వైద్య శిబిరంను కృష్ణారాయపురం గ్రామంలో శనివారం నిర్వహించారు. శిబిరంలో డాక్టర్ హేమాక్షి పలువురికి ఆరోగ్య తనిఖీలు చేపట్టి మందులు అందజేశారు. ఉబ్బసం, ఆయాసం, వాతం, కీళ్ళు, వెన్ను నొప్పులు, జీర్ణకోశ సమస్యలు మొదలగు ఆరోగ్య పరమైన సమస్యలు ఉన్నవారికి ఆమె వైద్య సేవలు అందజేశారు. శిబిరంలో 90 మందికి పైగా వైద్య సేవలు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ హేమాక్షి మాట్లాడుతూ అనేక రకాల దీర్ఘ కాలిక ఆరోగ్య సమస్యలకు ఆయుర్వేద మందులతో మంచి ఉపశమనం ఉంటుందని, ముఖ్యంగా సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు కాబట్టి దీర్ఘ కాలికంగా వాడడంలో ఏ విధమైన ఇబ్బందులు తలెత్తవని, ఆయుర్వేద వైద్యంలో మన దేశానికి ప్రాచీన కాలం నుండి ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు. అదేవిధంగా ఆరోగ్యానికి యోగా యొక్క ఆవశ్యకతపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుణుపూరు అన్నంనాయుడు, వైద్య సిబ్బంది పద్మ, నాగరాజు పాల్గొన్నారు.

అన్నా క్యాంటిన్ ద్వారా భోజన వసతి

విశాలాంధ్ర - వేపాడ : నియోజకవర్గం కేంద్రం శృంగవరపుకోటలో టీడీపీ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, రాంప్రసాద్ దంపతులు ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ కు వేపాడ మండలం వావిలపాడు గ్రామానికి చెందిన టీడీపీ నేత గుంటపల్లి దేముడునాయుడు ఆదివారం అన్నార్తులకు భోజన సౌకర్యం కల్పించారు. టీడీపీ నేత దేముడునాయుడు కుమారుడు లోహాన్స్ నాయుడు జన్మదినాన్ని పురష్కరించుకొని సొంత ఖర్చులతో అన్నా క్యాంటీన్ లో భోజన సౌకర్యం కల్పించినట్లు దేముడునాయుడు స్థానిక విలేకరులకు తెలిపారు. దేముడునాయుడు ఉదారతను మాజీ ఎమ్మెల్యే కోళ్ల దంపతులు అభినందించారు.

చదవడం మాకిస్టం

విశాలాంధ్ర - తెర్లాం : తెర్లాం శాఖా గ్రంథాలయం లో ఆదివారం చదవడం మాకిష్టం అనే కార్యక్రమాన్ని సందర్భము పుస్తక ప్రదర్శన నిర్వహించారు అయింది. ఈ కార్యక్రమం లో విద్యార్థులచే ఆర్యభట్ట కథలు , బాలహేల, అక్బర్ - బీర్బల్ కథలు మరియు నీతి కథలు చదివించడం చెప్పడం జరిగింది.మరియు చిల్డ్రన్స్ క్లబ్ లో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించడం అయింది.ఈ కార్యక్రమానికి 12 మంది విద్యార్థులు పాల్గొన్నారు.అని స్థానిక గ్రంథాలయ అధికారి సి. హెచ్ కృష్ణ మూర్తి తెలిపారు.

తెర్లాం : బాడింగి గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఆదివారం విద్యార్థులు వచ్చి నీతి కథలు,దేశ నాయకులు జీవిత చరిత్రలు చదివించడం అదే విధంగా పిల్లలకు తమ స్కూల్ లో ఇచ్చిన ప్రోజెక్ట్ వర్క్ సంబంధించిన ఫోటోలు కంప్యూటర్ లో ప్రింట్ తీసి ఇవ్వడం ఎలా అనేది కూడా నేర్చుకోవడం జరుగుతుంది ఈ సందర్భంగా గ్రంథాలయాలధికారి ఆర్. దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ పిల్లలు పెద్దలకు ఉపయోగపడే అన్ని పుస్తకాలు అందుబాటులో ఉంచడం జరిగింది వీటితో పాటు మరి ముఖ్యంగా పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారికి అన్ని రకాల పోటీ పరీక్షలకు సంబంధించిన పత్రికలు,పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి కావును ఇంకా ఎక్కువ మంది వినియోగించుకోవాలి అని కోరారు

కరణం శివరామకృష్ణ ఆధ్వర్యంలో తప్పెటగుళ్ళు ప్రదర్శన



విశాలాంధ్ర - గజపతినగరం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ను అక్రమంగా అరెస్టు చేసినందుకు నిరసన లో భాగంగా ఆదివారం టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ ఆధ్వర్యంలో యాదవ కులస్తులు గొర్రెల కాపర్లు తో చంద్రబాబు నాయుడు అరెస్ట్ కు నిరసిస్తూ చేసిన ఆందోళనకు సంఘీభావం తెలిపారు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో గొర్రెల మేత దొరకని పరిస్థితి నెలకొందని అన్నారు ఈ ప్రభుత్వంలో కొండ పోరంబోకు భూములు సైతం అక్రమాలకు గురై పోవడం వల్ల గొర్రెల మేతకు రోడ్డుపైకి వస్తున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు రమేష్ కుమార్ అరుణ లంక సత్యనారాయణ మజ్జి గోవింద కర్రీ సత్యనారాయణ మీసాల అప్పలనాయుడు పిన్నింటి లక్ష్మణ్ నాయుడు గణేష్ గౌరు నాయుడు కర్రి ఆదినారాయణ పాల్గొన్నారు.

విశాఖ ఉక్కును అమ్మితే బీజేపీ అంతు తేలుస్తాం

విశాలాంధ్ర - బొబ్బిలి : విశాఖ ఉక్కును అమ్మితే బీజేపీ అంతు తేలుస్తామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం అన్నారు. ఉక్కు పరిరక్షణ మోటార్ సైకిల్ యాత్ర ఆదివారం రాత్రి బొబ్బిలి చేరుకుంది. యాత్రకు సీపీఎం నేతలు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా లోకనాథం మాట్లాడుతూ విశాఖ ఉక్కును అమ్మితే బీజేపీ అంతు తేలుస్తామన్నారు. విశాఖ ఉక్కును అమ్మితే నిరుద్యోగ యువతకు ఎలా ఉపాధి కల్పిస్తారని ప్రశ్నించారు. 32మంది ప్రాణ త్యాగాలతో విశాఖ ఉక్కును రక్షించుకున్నామని చెప్పారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణతో లక్షమంది ఉద్యోగులు రోడ్డున పడతారన్నారు. ఎల్.ఐ.సి, బ్యాంకులు, రైల్వేను అమ్మేస్తున్నారని విమర్శించారు. ఉత్తరాంధ్రను సస్యశ్యామలం చేయాలని డిమాండ్ చేశారు. విశాఖను సర్వనాశనం చేస్తున్నారన్నారు. దేశభక్తి పేరుతో దేశానికి నష్టం చేస్తున్నారని విమర్శించారు. బీజేపీ విధానాలను టీడీపీ, వైసీపీ, జనసేన ప్రశ్నించకుండా సమర్థించడం అన్యాయమన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకించకుండా మద్దతు ఇస్తున్నారని విమర్శించారు. ప్రజలు ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధులు ప్రజలకు నష్టం జరిగితే ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. ఎరువులు ధరలు పెరుగుతున్న వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు పెంచడం లేదన్నారు. కేంద్రంతో తాడోపేడో తేల్చుకుంటామన్నారు. సీపీఎం రాష్ట్ర నాయకులు జగన్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు పూర్తి చేసి నిరుద్యోగులుగా మారుతున్నారని విమర్శించారు. లక్షా30వేల మందికి ఉపాధి కల్పించే పరిశ్రమను అమ్మివేయడం దుర్మార్గమన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిరక్షణకు మూడేళ్ల నుంచి పరిశ్రమ వద్ద నిరసనలు జరుగుతున్న పట్టించుకోవడం లేదన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు ఐక్యంగా పోరాడి విశాఖ ఉక్కును పరిరక్షించుకోవాలన్నారు.

నిరుపేద వృద్ధ మహిళను ఆదుకోండి

విశాలాంధ్ర - కురుపాం : అనాథగా ఉన్న మతిస్థిమితం లేని మహిళను ఆదుకోవాలని పలువురు కోరుతున్నారు.ఈ చిత్రంలో కనిపిస్తున్న మతి స్థిమితం లేని మహిళ పేరు లో పట్లాసింగి.గంగమ్మ(65) ఈమెకు గతంలో 200 పింఛన్ అందేది..తరువాత ఆమెకు అధారు ,సరైన ఆధారాలు లేక ఒచ్చే ఆ 200 పింఛనన్ నేటికీ 8 సంవత్సరాలుగా నిలిపేశారు...ఐనా ఆమె కు సాయం చేసిన వారి కారణంగా ఇన్నాళ్లు బ్రతికే సింది...ప్రస్తుతం ఆమెకు కళ్ళు కననిపించటం లేదు...ఇంట్లోనే ఉండి పోతుంది...దయ చేసి ఆమెకు ఒక అనాధ ఆశ్రం లో ఉంచితే కొన్నాళ్ళు బ్రతికే అవకాశం ఉంది.

పలుగ్రామాల్లో అన్నసంతర్పణ, అనుపోత్సవ కార్యక్రమాలు

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. గత మూడు రోజులుగా పెద్ద ఎత్తున అన్న సంతర్పణ కార్యక్రమాలతో పాటు పలు గ్రామాల్లో వినాయక చవితికి ముగింపు పలుకుతూ అనుపోత్సవం కూడా జరిగి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని వినాయకుని ప్రసాదాలు స్వీకరించారు. పలుగ్రామాల్లో వినాయకునికి కుంకుమ పూజలు, పాలాభిశేఖాలు కూడా చేస్తున్నారు..ఉదయం, సాయంత్రంపూట ప్రత్యేక పూజలను అర్చకుల ఆద్వర్యంలో నిర్వహిస్తున్నారు. పలుగ్రామాల్లో ఉత్సవ కమిటీల ఆద్వర్యంలోశాంతియుత వాతావరణంలో సజావుగా సాగే చర్యలు తీసుకుంటున్నారు.ఇదిలా ఉండగా అన్ని గ్రామాలను సందర్శించి ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ నీలకంఠం తెలిపారు. సిబ్బందిని, మహిళ పోలీసులకు వినాయక చవితి బాధ్యతలు అప్పగించగా వారు రెండు పూటలు, రాత్రి పూట సందర్శన చేస్తూ ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకుంటున్నారు. మండల కేంద్రంలో వెలమవారివీధి, సుంకరివీధి, కుమ్మరివీధి పెదబోగిలి, అప్పయ్యపేట,తదితర గ్రామాల్లో విద్యుత్ అలంకరణలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. పలు గ్రామాల్లో రాత్రి పూట ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి.

పలుగ్రామాల్లో వారాలపండుగ: మండలంలోని ఆదివారం నాడు గ్రామదేవతలకు మొక్కులు చెల్లించే వారాల పండుగను ఘనంగా నిర్వహించారు. చినభోగిలి, మరిపివలస, సూరమ్మపేట,నిడగల్లు, చిన్నయ్యవలస తదితర గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు పూర్తి కావడంతో ఆయా గ్రామాల అమ్మవార్లకు మొక్కులు తీర్చుకున్నారు. భక్తి శ్రద్ధలతో అందరూ కలిసి కట్టుగావెళ్ళి అమ్మవార్లకు చీర, కొబ్బరికాయ, అరటిపండ్లు, ప్రసాదాలతో పాటు గొర్రెలు, కోళ్లను బలిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. వినాయక చవితి తరువాత అన్ని గ్రామాల్లో వారాల పండుగను పురస్కరించుకుని ఆడపిల్లలు, బంధువులను స్నేహితులను పిలిచి ఆనందంగా జరుపుకుంటారు.

ఆశయం మీది - ఆచరణ మాది అంటూ యువతకు శిక్షణ ఇస్తున్న పీఈటీలు

- రక్షణ దళాలలో ఎంపికకోసం ప్రతీ రోజూ ఉదయం శిక్షణతరగతులు
- స్థానిక ఉన్నతపాటశాల ఆవరణలోనే శిక్షణ ఇస్తున్న శ్రీనివాసరావు, శివశంకర్లు,
- యువత సన్మార్గంలో ఉంటే ఖచ్చితంగా పోటీపరీక్షలకు ఎంపిక

విశాలాంధ్ర - సీతానగరం : దేశరక్షణ దళాలలోకీలకమైన ఆర్మీ, నావి, ఏయిర్ ఫోర్స్ రంగాలతో పాటు రాష్ట్ర స్థాయిలో పోలీస్, ఏఆర్, స్పెషల్ ఫోర్స్, బి యస్ ఎఫ్, ఎస్ ఎస్ సి తదితర రంగాల్లో యువతపాత్ర ఎంతో కీలకమని, సన్మార్గంలోఉండి సక్రమంగా, క్రమశిక్షణతో నేర్చుకుంటే యువత దేనినైన సాధించడం చాలా చాలా సులభమని కె. ఎస్.ఆర్ అకాడమీ కోచ్ లు ముప్పాల శ్రీనివాసరావు, కరణం శంకరరావు(శివ శంకర్) లు తెలిపారు.ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యువతకు వారిద్దరు కోచ్ లు స్వచ్ఛందంగా ఒక్కపైసా తీసుకోకుండా ఇస్తున్న శిక్షణను విశాలాంధ్ర పరిశీలించింది. యువతకు ఫిజికల్ ఫిట్నెస్ గూర్చి,రన్నింగ్, లాంగ్ జంప్, హై జంప్, జావలిన్ త్రో విసరడం తదితర అంశాలపై ప్రత్యేక తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. విజ్ఞానంతో పాటు మానసిక ఒత్తిడిని తట్టుకోవాలంటే యువత ఫిజికల్ పిట్ నెస్ ఏర్పాటు చేసుకోవాలనే ఉద్దేశంతో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా ప్రతీ రోజు ఉదయం రెండు నుండి మూడుగంటల పాటు శిక్షణ ఇస్తున్నట్లు వారు తెలిపారు. శిక్షణకు క్రమశిక్షణతో రెగ్యులర్ గా హాజరయితే తాము కూడా సక్రమంగా శిక్షణఇచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చే విధంగా కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు. ఇటీవలకాలంలో తమవద్ద శిక్షణ పొందిన ఆర్ నాని, బి.సాయి, ఎస్ హరి, ఎన్ గణేష్, పి మణికంఠలు ఆర్మీఅగ్నివీర్ కు ఎంపికైనట్లు వారు తెలిపారు. ఎస్ జగదీష్, ఏ. తేజాలు ఎస్ఎస్సి సీఆర్పీఫ్, ఎస్ఎస్సి అస్సాం రైఫిల్స్ కు ఎంపికైనట్లు చెప్పారు. తాము పిడి కోర్సులో నేర్చుకున్న అంశాలను పదిమంది యువతకు చెప్పి వారిని సన్మార్గంలో నడిపించడానికి తమవంతు కృషి చేస్తున్నట్లు కోచ్ లు కరణం శంకరరావు, శ్రీనివాసరావులు తెలిపారు. వీరిలో శ్రీనివాసరావు స్థానిక ఉన్నత పాఠశాలలో పిడిగా పనిచేస్తుండగా, కరణం శంకరరావు బొబ్బిలి శ్వేతచలపతిహై స్కూలులో పిడి గా పనిచేస్తున్నారు. కె యస్ ఆర్ ఫిజికల్ అకాడమి పేరుతో యువతకు శిక్షణ ఇస్తున్నట్లు వారు తెలిపారు. తమకు అన్ని అంశాలపై, వ్యాయామంపై, వివిధ రకాల క్రీడలపై తర్ఫీదు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందని యువకులు తెలిపారు. ఇక్కడకు శిక్షణకు రావడంతో తమలో కాన్ఫిడెన్స్ పెరుగుతున్నట్లు శిక్షణకు హాజరైన యువత తెలిపారు. నిరుద్యోగిగా ఉన్న కె యస్ ఆర్ ఏమీ ఆశించకుండా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. పదిమందికి ఉపయోగపడే మంచి పనిని చేస్తుండటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మండలంలోని, ప్రక్క మండలాల్లో యువత ఎంత మంది వచ్చిన వారికి శిక్షణ ఇస్తామని తెలిపారు. ఇక్కడ శిక్షణ పొందుతున్న యువతకు ఎల్ వి ఆర్ స్వచ్ఛంద సంస్థ అదినేత, పెదభోగిలి మేజర్ పంచాయతీ సర్పంచ్ కంకణాపల్లి అరవింద్ కుమార్ క్రీడాకారుల డ్రెస్ లు అందజేసి ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి యువతను సన్మార్గంలో నడిపించడానికి తమవంతు కృషి చేస్తున్న శ్రీనివాస రావు, శివ శంకర్ లకు మండల ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు.